

తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :269 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 12 ఆదివారం జనవరి 2025 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur







## మరింత పడిపోయిన
# రూపాయి విలువ

### ప్రధాని మోడీ సమాధానం చెప్పాలన్న ప్రియాంక

**న్యూఢిల్లీ,జనవరి11తెలుగు వెలుగు:**

అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ భారీగా పడిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనిపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలన్నారు. శుక్రవారం రూపాయి విలువ ఒక్కసారిగా 16 పైసలు క్షీణించి చరిత్రలోనే తొలిసారిగా 86.04కి చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. 'చరిత్రలోనే తొలిసారిగా రూపాయి మారకం విలువ కనిష్ఠ స్థాయికి చేరుకుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో డాలరుతో రూపాయి మారకం విలువ 58-59 గా ఉండేది.

వివరాలు 2లో



## స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ
# ఒంటరిగా పోటీ

### సంజయ్ రౌత్

**ముంబై, జనవరి 11 తెలుగు వెలుగు:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ తెలిపారు. 'ఇండియా' బ్లాక్, మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) పొత్తులు లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల వరకేనని అన్నారు. 'ఒక కూటమిలో వ్యక్తిగత పార్టీల కార్యకర్తలకు అవకాశాలు లభించవు. ఇది సంస్థాగత వృద్ధిని అడ్డుకుంటుంది. ముంబై, థానే, నాగ్‌పూర్, మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా పరిషత్, పంచాయతీ ఎన్నికల్లో మా సొంత బలంతో పోటీ చేస్తాం' అని స్పష్టం చేశారు. కాగా, శివసేన (యూబీటీ) భాగమైన

వివరాలు 2లో



## సంక్రాంతి ఛార్జీల దోపిడీని
# సహించం

### ప్రైవేట్ ట్రావెల్స్‌కు మంత్రి పొన్నం హెచ్చరిక

**హైదరాబాద్,జనవరి11తెలుగు వెలుగు:**

సంక్రాంతి పండగ సమయంలో ప్రయాణికులను ఇబ్బంది పెడితే సహించబోమని, బస్సులను సీజ్ చేస్తామని ప్రైవేటు బస్సుల యజమానులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. అదనపు ఛార్జీల పేరిట ప్రయాణికులను దోపిడీకి గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రెగ్యులర్ ఛార్జీలనే వసూలుచేయాలని ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. 'ప్రైవేటు బస్సుల యజమానులు అదనంగా ఛార్జీలు వసూలు చేస్తే ప్రయాణికులు రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలి.

వివరాలు 2లో





## త్వరలో ఎమ్మెల్సీ
# అభ్యర్థుల ప్రకటన

పార్టీలో పనిచేసిన వారికే పదవులు

సంక్రాంతి తరవాత మంత్రివర్గ విస్తరణపై స్పష్టత

దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాం

మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,జనవరి11తెలుగు వెలుగు:**

వివరాలు 2లో

## ఆదివాసీల సంక్షేమం కోసం
# కాంగ్రెస్ కృషి

### ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను అభివృద్ధికి వినియోగిస్తాం

సాగర్ ఆదివాసీ సభలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

**నల్లగొండ,జనవరి11తెలుగు వెలుగు:**

ఆదివాసీల కోసం చట్టాలు చేసి వాటిని అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇక, చట్టాలను అమలు చేయించుకునే బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు.

వివరాలు 2లో



# ఆప్ ప్రతిష్టకు సవాల్ కానున్న ఎన్నికలు



- ఢిల్లీలో ముక్కోణపు సిరీస్..!
- ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల వేడి
- వరుసగా మూడోసారి విజయంతో హ్యాట్రిక్‌పై కన్ను
- ప్రతిష్టగా తీసుకుని పోరాడుతున్న బిజెపి

ఫిబ్రవరిలో జరిగే ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిదన్నది ఆసక్తిగా మారింది.





**న్యూఢిల్లీ,జనవరి11తెలుగు వెలుగు:**

దేశరాజధానికి అసెంబ్లీగా ఉన్న ఢిల్లీ ఎన్నికలపై పట్టుకోసం బిజెపి ఎత్తులు వేస్తోంది. ఇప్పటి వరకు రెండు ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన ఆప్ మరోమారు గెలుపు ద్వారా హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. అయితే ఢిల్లీ లిక్కర్ స్కామ్ సహా అనేకమంది నేతలు అవినీతి కేసుల్లో ఇరుక్కుని జైలుకు వెళ్లడంతో ఆప్ ప్రతిష్ట కొంత మసకబారింది. మరోవైపు ఆప్‌కు చెందిన పలువురు నేతలు పార్టీని వీడారు. ఈ క్రమంలో ఆప్‌కు గతంలో ఉన్న ఛరిష్మా కనబడడం లేదు. అందువల్ల బిజెపి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఫిబ్రవరిలో జరిగే ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిదన్నది ఆసక్తిగా మారింది.

వివరాలు 2లో



## నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి
# శంకుస్థాపన

పలు నమూనాలు పరిశీలించిన సిఎం

ఉస్మానియాపై అధికారులతో సమీక్ష

కార్పోరేట్‌కు దీటుగా ఉండాలని రేవంత్ ఆదేశం

ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఎం

**హైదరాబాద్,జనవరి11తెలుగు వెలుగు:**

ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

2లో

# ప్రశ్నిస్తే జైలుకెళ్లలా..?

### ప్రజాస్వామ్యంలో సీఎం రేవంత్ చర్యలు సబబు కాదు :

### మాజీ మంత్రి దయాకర్‌రావు

**జనగామ, జనవరి 11 తెలుగు వెలుగు:**

సీఎం రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఇది ప్రజాస్వామ్యంతో మంచి పద్ధతి కాదని మాజీ మంత్రి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

వివరాలు 11లో





# భూభారతితో సమస్యలకు చెక్

కెసిఆర్ ఇష్టానుసారంతో ధరణి సమస్యలు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**నల్గొండ,జనవరి11తెలుగు వెలుగు:**

వివరాలు 11లో

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

### జాతిని జాగృతం చేసిన

## స్వామి వివేకానంద !

భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి స్వామి వివేకానందది. ఆయన ఎప్పుడూ యువతను మేల్కొల్పుతూనే ఉంటారు. ముఖ్యంగా యువతకోసం ఆయన ఎంతో తపించారు. భారతదేశ భవిష్యత్తుని మార్చగలిగేది యువతేనని. యువత ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లాలని ఆయన అనేవారు. అందుకే 'డబ్బు లేని వాడు కాదు జీవితంలో ఒక ఆశయం అంటూ లేని వాడు అసలైన పేదవాడు అంటారు'వివేకానంద. ఆయన ఎప్పుడు కూడా 'గొర్రెలలా కాదు సింహంలా ధైరంగా బ్రతకమని' దేనికి భయపడవద్దని అంటారు. 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన కొంతమంది యువకులను నాకు అప్పగిస్తే ఈ దేశం స్వరూపాన్నే మార్చేస్తాను' అని స్వామిజీ తరచూ అనేవారు. మన దేశంలో యువత మనసులో స్ఫూర్తి నింపినవారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరు. అందుకే మన దేశంలో ఆయన పుట్టినరోజు జనవరి 12 న 'నేషనల్ యూత్ డే' గా జరుపుకుంటారు. ఆయన తన ప్రసంగాలతో, సూక్తులతో పుస్తకాలతో, యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్దేశం చేశారు. జీవితం నిరాశ నిస్పృహలతో నిండిపోయినప్పుడు, భయ భ్రాంతులకు గురైనపుడు, మనసు చెడు మార్గాలవైపు మళ్ళి ఏమిచెయ్యాలో దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నపుడు ఒక్కసారి స్వామి వివేకానందకి సంబందించిన పుస్తకాలు, సూక్తులను చదవండి. వివేకానందుడి సందేశాలు సూటిగా మన హృదయాన్ని తాకుతాయి. మనసులో ఒక తెలియని ధైర్యం, ఆలోచనలో మార్పు కలుగు తుంది. జీవితానికి అసలైన అర్థం తెలుస్తుంది. నిద్రాణమై ఉన్న భారత జాతిని మేల్కొలిపిన ఆ మహనీయుడు, యుగ పురుషుడు ఎప్పటికి మన గుండెల్లో నిలిచే ఉంటారు. అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేయడం ద్వారా భారత కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద. యువత తమ తెలివితేటలతో ఆధునిక భారత నిర్మాణానికి పూనుకోవడం ద్వారానే ఆయనకు నివాళి అర్పించగలదు.. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఆయనే. తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో 1893 లో ప్రవేశపెట్టాడు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. తిరిగి భారత దేశం వచ్చిన వివేకానంద రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ఇంతటి ఘనత సాధించిన స్వామి వివేకానంద కేవలం ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని 'జాతీయ యువజన దినోత్సవం'గా ప్రకటించింది. వివేకానందుడు తన సందేశంలో భారతదేశ మత సామరస్యాన్ని గురించి, వైవిధ్యాన్ని గురించి వివరించాడు. ప్రాచీన కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో దాడులు ఎదుర్కొన్న నుంచి ఇజ్రాయెలీలు, పార్సీలు వంటివారిని స్వీకరించి హృదయాలకు హత్తుకున్న భారతదేశానికి చెందినవాడినని గర్విస్తున్నానన్నాడు. వివిధ మార్గాల ద్వారా సాగిన మానవులంతా భగవంతుణ్ణి చేరుకుంటారని చెప్పే హిందూ సూక్తులను, భగవద్గీత శ్లోకాన్ని ప్రస్తావించాడు. చారిత్రకంగా ఎన్నో నాగరికతలు, దేశాలను నాశనం చేసిన మూఢభక్తి, మతతత్వాలను సర్వమత సమ్మేళనం దూరం చేస్తుందని విశ్వసిస్తున్నట్టు చెప్పాడు. తరవాత రామకృష్ణ పరమహంస సాహచర్యలో జీవితం గడిపాడు. రామకృష్ణ పరమహంస నుంచి నుండి ఎన్నో విషయాలు నేర్చుకున్నాడు. అలా చదువుకుంటూనే మెల్లగా సన్యాస మార్గంలోకి నడిచాడు. కుటుంబ కష్టాలను ఈడుస్తున్న సమయంలోనే 1886లో రామకృష్ణ పరమహంస మరణించారు. రామకృష్ణులవారు చనిపోయిన తరువాత ఆయన శిష్యులందరూ కలిసి ఒక మఠాన్ని ఏర్పాటు చేసుకుని అందులో ఉండేవారు. వాళ్ళకి నరేంద్రుడు నాయకుడిగా ఉండేవారు. కొంతకాలం తరువాత వివేకానంద దేశమంతటా పర్యటించాలనుకున్నారు. భారతదేశమంతటా ప్రయాణించి భారతీయుల స్థితిగతులను ప్రత్యక్షంగా చూసారు.ఆ సమయంలో పేదవాళ్ళ పరిస్థితి చూసి చలించి పోయారు. భారత దేశం బానిసత్వంలో మగ్గిపోవడానికి, మూఢనమ్మకాలే కారణమని గుర్తించారు. భారతదేశంలోని వివిధ మతాలను వాటి తత్వాలలను అర్థం చేసుకున్నారు. భారతీయ ఆద్యాత్మిక సందేశాన్ని ఇతర దేశాలకు అందించాలనుకున్నారు. అలా దేశమంతా పర్యటిస్తూ చివరికి కన్యాకుమారి చేరుకున్నారు. అక్కడ సముద్రంలో కొంత దూరంలో కనపడుతున్న ఒక చిన్న కొండ లాంటి ప్రదేశానికి ఈదుకుంటూ వెళ్ళి అక్కడ మూడు రోజుల పాటు ధ్యానం చేసారు. ఆ ధ్యానంలో తాను ఇన్ని రోజుల నుండి చుసిన వాటిని స్పష్టంగా అర్థం చేసుకున్నారు. పాశాత్య దేశాలకు వెళ్లి భారతదేశపు గొప్పతన్నాని చాటాలని అలాగే తిరిగి వచ్చిన తరువాత నిరాశ నిస్పృహలతో నిండిపోయిన భారతీయులను మేల్కొలపాలని నిర్ణయించు కున్నారు. అయితే చికాగో లో జరగబోయే సర్వమత మహా సభలకు వెళ్లాలని, అక్కడ భారతదేశ గొప్పతన్నాని, ఆధ్యాత్మికను చాటి చెప్పాలనుకున్నారు. అలా షికాగో ద్వారా భారత ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారు. 1893 సంవత్సరం సెప్టెంబర్ 11 న తేదీన ప్రారంభమయ్యాయి. ఇతర మతాలకు చెందిన గొప్ప గొప్ప వాళ్ళందరూ.. సూటు బూట్లతో రెడీ అయ్యి ఉంటారు. కానీ వివేకానంద దుస్తులు, వేషధారణ చూసి ఆయన్ని ఎవరూ కూడా గౌరవించలేదు. చులకనగా చూస్తారు. సభలో ఒక్కొక్కరుగా లేచి వాళ్ళ మతాల గొప్పతనం గురించి మాట్లాడుతుంటారు. చివరగా స్వామి వివేకానంద వంతు రానే వచ్చింది. స్వామిజి నిల్చుని గంభీరమైన గొంతుతో 'అమెరికా దేశపు సోదర సోదరీ మణులారా' అని పలకరించే సరికి ఆ ఒక్క పిలుపికి సభలో ఉన్న 4000 మందికి పైగా జనం లేచి 2 నిమిషాల పాటు ఆగకుండా చప్పట్లు కొట్టారట. అప్పటి వరకు అందరు 'లేడీస్ అండ్ జెంటిల్ మెన్' అంటూ స్పీచ్ మొదలు పెట్టారు కానీ వివేకానంద సోదర సోదరీమణులారా అని పలకరించేసరికి ఆ పిలుపులో ఆత్మీయత వాళ్ళ హృదయాలను తాకింది. ఏ స్వార్థం లేని పిలుపుకి కొంతమంది కన్నీరు కూడా కార్చారు. ఆ చప్పట్ల శబ్దం ఆగిన తరువాత ఆయన భారతదేశ గొప్పతనం గురించి మన దేశంలో ఆధ్యాత్మికత, సనాతన దర్మం, సంస్కృతి, సంప్రదాయాల గురించి ప్రసంగించారు. దానితో సభ మొత్తం చప్పట్లతో మారుమోగిపోయింది. సభలో ఉన్న మేధావులు, గొప్ప గొప్ప వాళ్లంతా తమ స్థాయిని కూడా మర్చిపోయి చిన్న పిల్లల్లా ఎగబడుతూ స్టేజి వద్దకు వచ్చి స్వామిజీకి షేక్ హ్యాండ్ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. అప్పటి వరకు భారత దేశం అంటే, మూఢ నమ్మకాలతో, చెట్లకు పుట్లకు పూజలు చేసే ఒక అనాగరికమైన దేశం అనే భావన ఉన్న వాళ్లందరికీ భారత దేశం పట్ల ఉన్న అపోహలను తొలగించారు. గౌరవం కలిగేలా చేసారు. భారత దేశపు స్థాయిని పెంచారు. ఆ తరువాత కూడా చాలా కాలం పాటు దేశమంతా పర్యటిస్తూ ప్రసంగాలు చేస్తూ, రామకృష్ణ మఠాన్ని అభివృద్ధి చేస్తూ వచ్చారు. 1902 సంవత్సరం జులై 4 తేదీన రాత్రి 9 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు.

# ఆప్ ప్రతిష్టకు సవాల్ కానున్న ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రధానంగా ఢిల్లీ ఎన్నికలపైనే చర్చ నడుస్తోంది.. ఎందుకంటే దేశానికి రాజధానిగా ఉన్న ఢిల్లీలో ఏ పార్టీలో అధికారంలోకి వస్తుందోనని అంచనాలు వేసుకుంటున్నారు. అయితే ఢిల్లీలో ఎవరు గెలుస్తారో అటుంచితో అసలు ఢిల్లీ ఎన్నికలు ఎప్పుడు మొదలయ్యాయి.. మొదటిసారిగా ఎవరు అధికారంలోకి వస్తారు అనే విషయాలపై ఒక్కసారి వెనుక్కు వెళదాం.. ఢిల్లీ లెజిస్టేటీవ్ అసెంబ్లీ మొదటిసారిగా మార్చి 7 1952న పార్ట్ సీ కింద ఏర్పాటైంది. దీనిని హెూంమంత్రి కట్టూ ప్రారంభించారు. అసెంబ్లీలో అప్పుడు 48 మంది సభ్యులు ఉన్నారు. ఢిల్లీ ప్రధాన కమిషనర్‌కు సలహాదారు పాత్రలో మంత్రుల మండలి ఉంది. అయినప్పటికీ చట్టాలు చేసే అధికారాలు కూడా దీనికి ఉన్నాయి. మొదటి మంత్రి మండలికి చౌదరి బ్రహ్మప్రకాష్ నాయకత్వం వహించారు. ఆయన ఢిల్లీకి మొదటి ముఖ్యమంత్రి కూడా. అయితే 1953 రాష్ట్రాల పునర్వవస్థీకరణ కమిషన్, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం 1956 ద్వారా రాజ్యాంగ సవరణకు దారితీసింది. ఇది నవంబర్ 1 1956 నుంచి ఆమలులోకి వచ్చింది. దీని అర్థం ఢిల్లీ ఇకపై పార్ట్ సీ రాష్ట్రం కాకుండా యూనియన్‌గా మార్చబడింది. భారత రాష్ట్రపతి ప్రత్యక్ష పరిపాలనలో పాలించబడింది. దీంతో అప్పటి వరకు ఉన్న శాసన సభ, మంత్రి మండలి కూడా ఒక్కసారిగా రద్దయ్యాయి. తదనంతరం ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1957 అమల్లోకి వచ్చింది. అలాగే 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ 56 మంది ఎన్నికై, ఐదుగురు నామినేట్ చేయబడిన సభ్యులుతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను అధిపతిగా నియమించారు. అయితే కౌన్సిలుకు శాసన అధికారాలు మాత్రం లేకుండాపోయాయి. ఇలా 1990 వరకు కొనసాగుతూ వచ్చింది. మళ్లీ 1993 సంవత్సరంలో ఢిల్లీ 70 శాసన సభా శాసన సభ ఏర్పాటైంది. అయితే 1993 నుంచి 2008 జరిగిన నాలుగుసార్ల ఎన్నికల్లో ప్రజలు ఏకపక్ష తీర్పునిచ్చారు. ఒకసారి బీజేపీకి ఇస్తే, మిగిలిన మూడుసార్లు కాంగ్రెస్సుకు ఇచ్చారు. మొట్టమొదటిసారిగా 2013లో జరిగిన ఎన్నికల్లో హంగు వచ్చింది. ఇందులో బీజేకే 32 సీట్లు వచ్చి అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పటికి పార్టీ స్థాపించి ఒక ఏడాది మాత్రమే అయిన ఆమ్‌ఆద్మీ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసి 28 స్థానాలను కైవశం చేసుకుంది. కేవలం 8 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ ఆప్ పార్టీకి మద్దతు ఇవ్వటంతో ఆప్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే అవినీతి నిరోధక ఎజెండాపై అదికారాన్ని జేజిక్కించుకున్న ఆప్ పార్టీ అవినీతిని దర్యాప్తు చేయటానికి స్వతంత్ర సంస్థను రూపొందించటానికి జన్‌లోక్‌పాల్ బిల్లును ఆమోదించటానికి ముందుకొచ్చింది. కానీ దాని పదవీకాలం రెండు నెలలలోపే ఉండటంతో ఆప్ జాతీయ కన్వీనర్, మొదటిసారి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లోక్‌పాల్ బిల్లును ఆమోదించడంలో విఫలమయ్యారు. దీంతో ఆయన రాజీనామా చేయడంతో మళ్లీ రాష్ట్రపతి పాలనలోకి వెళ్లింది. అయితే 2015 ఢిల్లీ ఎన్నికల్లో ఏకపక్ష ఫలితాలు వచ్చాయి. ఆప్ పార్టీ అఖండ విజయంతో తిరిగి అధికారంలోకి వచ్చింది. అసెంబ్లీలో సీట్లలో 67 సీట్లు మరియు అత్యదికంగా 54.34 ఓట్ల శాతం సాధించింది. బీజేపీ మూడు స్థానాలు రాగా కాంగ్రెస్ ఖాతా తెరవకుండాపోయింది. అధికారంలోకి వచ్చిన ఆప్‌పార్టీ మహిళలకు ఉచిత నీరు, విద్యుత్, ప్రజా రవాణా సహా అనేక సంక్షేమ పథకాలు అమలుతో ఆప్ పార్టీ 2020 మరోసారి భారీ మెజార్టీ విజయం సాధించింది. అయితే 2025 కంటే కొంచెం తక్కువగా 62 సీట్లు మాత్రమే వచ్చి 53.57 శాతం ఓట్ల శాతానికి సాధించింది. బీజేపీకి 8 స్థానాలు రాగా ఓట్లు శాతం 38.51 శాతానికి పెంచుకుంది. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో కూడా ఖాతా తెరవకుండాపోయింది. అయితే 2025 ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనేది వీడని చిక్కుముడిగా మిగిలిపోయింది. ఎందుకుంటే ఇప్పుడు 2024 గత రెండేళ్లుగా ఆప్‌పార్టీకి అవినీతి మరకలు అంటుకొని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు హెూమంత్రి కూడా జైలు ఊసలు లెక్కించారు. ఇంకా ఆ కేసుపై విచారణ కూడా నడుస్తునే ఉంది. అందుకే ఈ ఎన్నికలు ఆప్‌పార్టీకి చాలా కీలకంగా మారాయి. ఒకవేళ ఈ ఎన్నికల్లో ఓడిపోతే బీజేపీ నుంచి మరింత ఒత్తిడి పెరిగి ఇంకా అనేక కేసులు బనాయించే అవకాశం ఉంది. ఇక బీజేపీకి విషయానికొస్తే అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సమయాల్లో కేవలం ఒకేసారి ఒక్కసారి అధికారంలోకి రావటం, ఢిల్లీ దేశ రాజధాని కావడం దానికి పరువు ప్రతిష్టకు సవాల్‌గా మారింది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి రాకున్నా అటు ఆప్ పార్టీని, బీజేపీ ఓట్ల పరంగా ఏ మేరకు దెబ్బతిస్తుందో వేచి చూడాలి. అయితే 2024 జరిగిన లోక్‌సభ ఫలితాలను బట్టి చూస్తే 52 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ ఆధిక్యంలో ఉండగా, 10 స్థానాల్లోనే ఆప్‌పార్టీ ఆధిక్యత కనపిస్తుంది. 8 స్థానాల్లో మాత్రం కాంగ్రెస్ బలంగా కనిపిస్తున్నట్లు ఫలితాలు వచ్చాయి. మరీ వచ్చేనెల 5న జరిగే ఎన్నికల్లో ఢిల్లీ పీఠం ఎవరిని వరిస్తుందో వేచిచూడాల్సిందే..?

### ఆదివాసీల సంక్షేమం కోసం

# కాంగ్రెస్ కృషి

మొదటి పేజీ తరువాయి

అలాగే, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తూచా తప్పకుండా అమలు చేసే బాధ్యత నాది అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టే.. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు అవుతుంది.. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పకడ్బందీగా ఖర్చు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ లో ఆదివాసి ప్రజా ప్రతినిధుల సాధికారత శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఒక లక్ష రూపాయలు అదనంగా ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారుల్లో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలే ఉంటారు.. ఒక్క రక్తం చుక్క బయటకు రాకుండా పేదల కోసం తెచ్చిన గొప్ప పథకం ఉపాధి హామీ పథకం.. పోసా చట్టన్ని, ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. ఇక, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతు బంధు ఉండదని బీఆర్ఎస్ పార్టీ ప్రచారం చేసింది.. కానీ, తాము అధికారంలోకి వచ్చాక మారో 2 వేలు అదనంగా కలిపి మొత్తం 12 వేల రూపాయలను ఇవ్వబోతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, కాంగ్రెస్ నేత కొప్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

### మరింత పడిపోయిన

# రూపాయి విలువ

మొదటి పేజీ తరువాయి

అప్పట్లో నరేంద్ర మోదీ రూపాయి విలువను ప్రభుత్వ ప్రతిష్ఠతో ముడిపెట్టేవారు. డబ్బు విలువ ఏ దేశంలోనూ ఇంతగా పడిపోదని, అంతా తనకే తెలుసని చెప్పేవారు. మరి ఇప్పుడేమైంది. ఆయనే ప్రధానిగా ఉన్నారు. పతనంలో రూపాయి రికార్డులు సృష్టిస్తోంది. రోజు రోజుకూ దాని విలువ పడిపోతోంది. అందువల్ల దేశ ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

### త్వరలో ఎమ్మెల్సీ

# అభ్యర్థుల ప్రకటన

మొదటి పేజీ తరువాయి

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వెల్లడించారు. నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి పేరు చాలా మంది చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరి రిపోర్టు కేసీ వేణుగోపాల్ వద్ద ఉందన్నారు. పార్టీ నేతలందరూ వచ్చే 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని గట్టిగా హెచ్చరించారని చెప్పారు. ఈ నెలాఖరుకు పార్టీలో అన్ని కమిటీలు వేస్తామని, పనిచేసిన వారందరికీ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. పనిచేసిన నాయకులకే పదవులు వస్తాయన్నారు. కార్పొరేషన్ పదవుల భర్తీ ఈ నెలాఖరుకి పూర్తవుతుందని తెలిపారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ ఎప్పుడు ఉంటోందో తేల్చిచెప్పారు. అలాగే కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు. గ్యాడ్ర్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు.కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు. డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు. యితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ క్రమంలో రేవంత్ పర్యటన నేపథ్యంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం కానుందని కాంగ్రెస్ వర్గాలే చెప్పుకొచ్చారు. ఇప్పుడు అనూహ్యంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్వయంగా మంత్రి వర్గ విస్తరణపై ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది.

### నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి

# శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి

అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భగా గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ లను సీఎంకు వివరించిన అధికారులు. పలు మార్పులు, చేర్పులను రేవంత్ రెడ్డి సూచించారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం.. ప్రతి ఒక్కరూ ఊరెల్లి నలుగురితో కలవాలి.. ఇక, రాబోయే 50 ఏళ్ల కాలానికి గాను అవసరాలను అంచనా వేసి కొత్త ఆసుపత్రిని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండేలని చూడాలన్నారు. చికిత్స కోసం అన్ని జిల్లాల నుంచి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ రోడ్లను డెవలప్ చేయాలని సూచించారు. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాలను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ

# ఒంటరిగా పోటీ

మొదటి పేజీ తరువాయి

ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌పై ఆయన మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఈ కూటమి ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదని విమర్శించారు. 'ఇండియా బ్లాక్‌కు కన్వీనర్‌ను కూడా మేం నియమించలేకపోయాం. ఇది మంచిది కాదు. కూటమిలో అతిపెద్ద పార్టీ కాంగ్రెస్. సమావేశం ఏర్పాటు చేయడం ఆ పార్టీ బాధ్యత' అని ఆయన అన్నారు. మరోవైపు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎంవీఏ ఓటమిపై నిందలు వేస్తున్న కాంగ్రెస్ నేత విజయ్ వాడేట్టివార్‌పై సంజయ్ రౌత్ మండిపడ్డారు. ఏకాభిప్రాయం, రాజీపై నమ్మకం లేని వారికి కూటమిలో ఉండే హక్కు లేదని విమర్శించారు.

### సంక్రాంతి ఛార్జీల దోపిడీని

# సహించం

మొదటి పేజీ తరువాయి

ఆర్టీసీ అధికారులు రహదారులపైనే ఉండి తనిఖీలు చేపట్టాలి. సంక్రాంతి పండగ నేపథ్యంలో టీజీఎస్‌ఆర్టీసీ 6,432 ప్రత్యేక బస్సులు నడిపిస్తోంది. అవసరమైతే మరిన్నింటిని నడిపేందుకు ఆర్టీసీ అధికారులు సిద్ధంగా ఉండాలి' అని పేర్కొన్నారు. ప్రయాణికుల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేసే ప్రైవేట్ బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. 'పర్మిట్ నిబంధనలను ఉల్లంఘించినా, సరకు రవాణా చేసినా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై చర్యలు తప్పవు. ఈ విషయమై వారం రోజుల పాటు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తాం. ప్రైవేటు బస్సులపై ఇప్పటికే 150 కేసులు నమోదు చేశాం' అని వివరించారు.

# వరుసగా పెరుగుతున్న బంగారం ధరలు..

### ఇప్పుడు తులం గోల్డ్ రేటు ఎంతంటే?

తెలుగు వెలుగు ప్రతినిధి

పండగ వేళ పసిడి ప్రియులకు షాక్ తగులుతోంది. రేట్లు భారీగా పెరుగుతున్నాయి. ఇంటర్నేషనల్ మార్కెట్లో.. అదే విధంగా దేశీయ మార్కెట్లో కూడా పసిడి రేట్లు వరుసగా పెరుగుతూ పోతూనే ఉన్నాయి. ఇప్పుడు ఇంటర్నేషనల్ మార్కెట్లో చూస్తే గత 3-4 రోజులుగా గోల్డ్ రేట్లు పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 2690 డాలర్లపైన ట్రేడవుతోంది. స్పాట్ సిల్వర్ రేటు కూడా 30.40 డాలర్లపైన కొనసాగుతోంది. కిందటి సెషన్‌తో పోలిస్తే ఇవి భారీగా పెరిగాయని చెప్పొచ్చు. ఇక ఇదే సమయంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 86.18 వద్ద ఉంది. ఇది ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయి అని చెప్పొచ్చు. ఇంటర్నేషనల్ మార్కెట్లో పెరిగిన క్రమంలోనే దేశీయంగా బంగారం, వెండి ధరల గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం.దేశీయంగా హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం 22 క్యారెట్స్ గోల్డ్ రేటు రూ. 250 పెరిగింది. దీనికి ముందు రెండు వరుస సెషన్లలో కూడా పెరిగిందని చెప్పొచ్చు. ఈ క్రమంలో రూ. 100, రూ. 350 చొప్పున పెరగ్గా.. తాజాగా రూ. 250 ఎగబాకింది. దీంతో ఇప్పుడు ప్రస్తుతం తులం బంగారం ధర రూ. 72,850 కి చేరింది. 3 రోజుల్లో 10 గ్రాముల బంగారం ధర రూ. 700 పెరిగిందన్నమాట. ఇక 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర విషయానికి వస్తే కూడా రూ. 270 పెరగడంతో ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లో తులం గోల్డ్ రేటు రూ. 79,470 వద్ద ఉంది హైదరాబాద్ బాటలోనే ఢిల్లీలో కూడా గోల్డ్ రేట్లు పెరిగాయి. ఇక్కడ 22 క్యారెట్స్ పుత్తడి ధర రూ. 250 పెరిగి తులం రూ. 73 వేల వద్ద ఉంది. ఇంకా 24 క్యారెట్ల స్వచ్ఛమైన గోల్డ్ ధర రూ. 270 పెరగడంతో ప్రస్తుతం 10 గ్రాములకు రూ. 79,620 వద్ద కొనసాగుతోంది. సాధారణంగానే హైదరాబాద్ కంటే ఢిల్లీలో బంగారం ధర ఎక్కువగా ఉంటుంది. స్థానిక పన్ను రేట్లు సహా ఇతర అంశాలు ఇందుకు దోహదం చేస్తుంటాయి.ఇక బంగారం ధరలు పెరిగిన నేపథ్యంలో వెండి ధరలు కూడా పుంజుకున్నాయి. ఢిల్లీలో రూ. 1000 పెరగడంతో కేజీకి ప్రస్తుతం రూ. 93,500 వద్ద ఉంది. ఇదే సమయంలో హైదరాబాద్ నగరంలో రూ. 1000 ఎగబాకగా.. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 1,01,000 వద్ద ట్రేడవుతోంది. వెండి ధరలు మాత్రం ఢిల్లీలోనే కాస్త తక్కువగా ఉంటాయి.

# పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం

## - ఎవరో రెచ్చగొట్టే మాటలు విని అభద్రతకు లోను కావొద్దు

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు
- జనవరి 26 నుంచి పేదోడు మెచ్చే నాలుగు హామీలు అమలు కాబోతున్నాయి
- ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ న్యాయం జరుగుతుంది
- మల్లెమడుగు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు
- జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తో కలిసి లబ్దిదారులకు పట్టాలు అందజేత
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఖమ్మం : పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం అర్బన్ మల్లెమడుగు గ్రామంలో శనివారం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలు అందించారు. లబ్ధిదారుల కోరిక మేరకు వారి ప్లాట్లలోకి వెళ్లి పాలను పొంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతికి ముందే అర్హులైన పేదలకు ఇళ్ల పంపిణీ ప్రక్రియ మొదలైందని అన్నారు. అందులో భాగంగా ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి పట్టాలు అందించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం పూర్తి అయిందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు, గ్రామ పెద్దలు నిర్ణయం మేరకే అర్హులను గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాని వారు ఎవరో రెచ్చగొట్టే మాటలు విని అభద్రతకు లోను కావొద్దని పేదలకు సూచించారు. మరో పదిహేను రోజుల్లో అంటే ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూసేందుకు ఇచ్చిన మాట ప్రకారం మరో నాలుగు హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. భూమి లేని రైతు కూలీలకు రెండు విడతలుగా ఏడాదికి రూ. 12వేలు ఇచ్చే కార్యక్రమం, భూమి ఉండి సాగు చేసుకునే ప్రతి రైతుకు ఎకరాకు ఏడాదికి రూ. 12 వేలు, అర్హులైన ప్రతి పేదవాడి కుటుంబానికి రేషన్ కార్డు ఇచ్చే ప్రక్రియతో పాటు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5లక్షలు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి న్యాయం చేకూరే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, 1వ, 59వ,60వ డివిజన్ల కార్పొరేటర్లు హుస్సేన్ , నిరంజన్, బట్టపోతుల లలితా రాణితో పాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగ ప్రొఫెషనల్స్ కోసం అభివృద్ధి అధ్యయనాలు మరియు ప్రజా విధానాల

# పీహెచ్‌డీ ప్రోగ్రామ్ ప్రారంభ వేడుక

**తెలుగు వెలుగు జనవరి 11**

ఉద్యోగ ప్రొఫెషనల్స్ కోసం అభివృద్ధి అధ్యయనాలు మరియు ప్రజా విధానాల పీహెచ్‌డీ ప్రోగ్రామ్ ప్రారంభ వేడుక హైదరాబాద్‌లోని ఐసీఫ్ఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ క్యాంపస్‌లో ఐసీఫ్ఐ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ చాన్సలర్ మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ డా. సి రంగరాజన్ ముఖ్య ప్రసంగం చేశారు. గౌరవ అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ డా. సమీర్ శర్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సంస్థ వైస్ చాన్సలర్ డా. ఎల్.ఎస్. గణేష్ అధ్యక్షత వహించారు. ఈ ప్రోగ్రామ్‌లో చేరిన పీహెచ్‌డీ స్కాలర్స్, ఇది ప్రొఫెషనల్స్ కోసం రూపొందించబడింది, ఈ వేడుకకు హాజరయ్యారు.స్కాలర్స్‌ను స్వాగతిస్తూ, డా. గణేష్, విద్యా పరిశోధన మరియు ప్రాజెక్ట్ ఆధారిత పరిశోధన మధ్య తేడా వల్ల ఉద్యోగ ప్రొఫెషనల్స్ కోసం పరిశోధనల ప్రాముఖ్యతను హైలైట్ చేశారు.స్కూల్ డైరెక్టర్ డా. సి ఎస్ శైలజన్, కార్యక్రమం యొక్క ఫీచర్లను ప్రవేశపెట్టారు.డా. సి రంగరాజన్ క్యాంపస్‌లో జరుగుతున్న పరిశోధన అధ్యయనాల విధానాన్ని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా కొన్ని సంస్థలే డొమైన్ నాలెడ్జ్‌తో డేటా ఆధారిత విశ్లేషణాత్మక నైపుణ్యాలను సమ్మిళితం చేస్తున్నాయని ఆయన చెప్పారు. అభివృద్ధి అధ్యయనాల ప్రతి రంగంలో అప్‌డేట్ డొమైన్ నాలెడ్జ్‌ను అన్వయించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ప్రత్యేకంగా ఈ పీహెచ్‌డీ ప్రోగ్రామ్ యొక్క ప్రత్యేకమైన నిర్మాణాన్ని ఆయన హైలైట్ చేశారు. ఈ నేర్చుకోవడం మరియు ప్రాక్టీస్ రంగంలో జ్ఞానం వేగంగా పెరుగుతున్నందున, ఈ ప్రోగ్రామ్ యొక్క నిర్మాణాన్ని ఛాలెంజింగ్‌గా ఉంచాలని ఆయన చెప్పారు. అభివృద్ధి అధ్యయనాలు బహుళ శాస్త్ర విభాగాలు కలిగి ఉన్నాయని ఆయన చెప్పారు. ఇది ఆర్థిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం మరియు గణాంకాలు వంటి ఇతర విభాగాలకు సంబంధించినది. ఆర్థిక శాస్త్రం సూత్రాల అన్వయంతో పొందిన ప్రయోజనాలు సమాజంలో ఎలా పంచుకుంటున్నాయో అర్థం చేసుకోవడానికి రాజకీయ శాస్త్రం ఉపయోగపడుతుంది. పాలనా విధానాల గురించి, డా. సి రంగరాజన్, అభివృద్ధి అధ్యయనాల కు అత్యంత దగ్గర సంబంధం ఉన్నట్లు పేర్కొన్నారు. విద్యా రంగంలోని ఒక ఉదాహరణను చూపిస్తూ, పాఠశాల తరగతుల్లో నేర్పిన విషయాలకంటే ముందుకెళ్లాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రజా విధానాలలో తన అనుభవం మరియు ప్రావీణ్యంతో ఉన్న డా. మన్మోహన్ సింగ్‌తో తన అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన దూరదృష్టి మరియు ధైర్యాన్ని ప్రశంసించారు.తరువాత, డా. సమీర్ శర్మ, విద్యార్థులు ఉత్సాహంతో మరియు ఓపెన్ మైండ్‌తో ఈ ప్రోగ్రామ్‌ను అంగీకరించాలని కోరారు. సివిల్ సర్వెంట్‌గా ఉన్న సమయంలో పీహెచ్‌డీ స్కాలర్‌గా తన అనుభవాలను పంచుకున్నారు.మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జె. మహేందర్ రెడ్డి, గత రెండు దశాబ్దాలుగా ఐసీఫ్ఐలో డాక్టరల్ స్టడీస్ ప్రత్యేకతలను వివరించారు.చివర్లో, ఐసీఫ్ఐ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ డా. తమ్మా కోటి రెడ్డి, ఈ ప్రోగ్రామ్ ప్రారంభానికి ఫ్యాకల్టీ మరియు అడ్మినిస్ట్రేషన్ చేసిన కష్టాన్ని గుర్తించి, కృతజ్ఞతలు తెలియజేశారు.





# గురుకుల ప్రవేశ పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

పర్వతగిరి మండలం ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల/కళాశాల జామాల్ పురం లో జరిగిన తల్లితండ్రుల సమావేశం లో గురుకుల ప్రవేశ పరీక్ష టీజీ సెట్ -2025 పోస్టర్ ను ప్రిన్సిపల్ శైలజ రాణి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శైలజ రాణి మాట్లాడుతూ. 2025 విద్యా సంవత్సరానికి గాను 5 వ తరగతిలో ప్రవేశాల కొరకు మరియు 6 నుండి 9 వ తరగతుల్లో మిగిలిన ఖాళీ సీట్ల (బ్యాక్ లాగ్ సీట్లు) కొరకు ఆన్లైన్ లో అప్లై చేసుకోవచ్చని తెలిపారు. అప్లై చేయుటకు చివరి తేదీ 01-02-2025 అని పరీక్ష 23-02-2025 న జరుగును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిల యొక్క తల్లిదండ్రులు మరియు పాఠశాల ఉపాధ్యాయినులు పాల్గొన్నారు




# ఆల్విన్ కాలనీలో క్రిస్మస్ ఫీస్ట్ కార్యక్రమం

**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడాలో గల ఫుల్ గస్పెల్ చర్చ్ లో తెలంగాణ ప్రభుత్వం సహకారంతో పాస్టర్స్ అందరూ కలిసి నిర్వహిస్తున్న క్రిస్మస్ ఫీస్ట్ (విందు) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, సంతోష్ బిరాదర్, ఉమేష్, పాస్టర్స్ ఇస్రాయిల్, ఏసురాజు, సత్య రాజు, ఫిలిప్, విద్యాసాగర్, దేవదాస్, నాగభూషణం, కోకిల శామ్యూల్, సంతోషమ్మ, పద్మమ్మ, సుమన్, శ్యాముల్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.




## అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలి...

### బి.ఆర్.ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలనీ ఆల్విన్ కాలనీ డివిజన్ బి.ఆర్.ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు పేర్కొన్నారు. కూకట్పల్లి అల్విన్ కాలనీ డివిజన్ ఉజ్జయిని మహంకాళి నగర్ కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఏనుగంటి శ్రీనివాస్ స్వామి అయ్యప్ప మాల దీక్ష పూర్తి చేసుకొని శబరి యాత్ర కు వెళ్తున్నందున ఇరుముడి పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సాయి గౌడ్,బలస్వామి, సంతోష్, కృష్ణ, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**తెలుగు వెలుగు కూసుమంచి ఖమ్మం:-**

నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామం నుంచి వివిధ పార్టీల నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికపార్టీలోకి వస్తున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు....ఖమ్మం లో రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి సమక్షంలో వివిధ పార్టీల నుంచి మూడు వందల కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలోకి వస్తున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలు చూసి పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు.పార్టీలోకి వచ్చిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన చెప్పారు.ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వెన్నపూసల సీతారాములు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమురి రమేష్,కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు,మండల నాయకులు కొర్లకుంట నాగేశ్వరరావు, నంబూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.




# తమ భూములు లాక్కున్న భూ బకాసురులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి.....

### శంకర్ పల్లి మండలం కొండకల్ తాండ గిరిజనుల రిలే నిరాహార దీక్ష........

### వారికి సంఘీభావం తెలిపిన రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్కా నరసింహారెడ్డి

**తెలుగు వెలుగు జనవరి 11**

రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం, కొండకల్ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కొండకల్ తండాలో తమ భూములు అన్యాయంగా భూభకాసురులు అయిన అపర్ణ ఉదయ్ కుమార్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఎస్ ఎస్ రెడ్డి, కొమ్మారెడ్డి. విక్రం రెడ్డి కుమార్ రెడ్డి, గ్రీన్ మార్క్ కళ్యాణ్ రెడ్డి, అరబిందో ఫార్మా, నిత్యానంద రెడ్డి లు తమ 8 0 ఎకరాల భూములను అక్రమంగా లాక్కొని తమపై అక్రమంగా కేసులు బనాయించారని కొండకల్ తాండ గిరిజనులు శనివారం రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. సర్వేనెంబర్633 నుండి644 వరకు గల బిల్లా 80 ఎకరాల భూములను వారు తమ వద్ద నుంచి లాక్కొని తమపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెడుతున్నారని దీక్ష చేపడుతున్న గిరిజనులు విలేకరులకు తెలిపారు. పై వారిపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. తమ భూముల్లోకి వెళితే వారు బౌన్సర్లతో దౌర్జన్యాలు చేస్తున్నారని తెలిపారు. దీనికి తోడు పోలీసులు కూడా వారికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. కొండకల్ తాండ గిరిజనుల భూముల దురాక్రమణలపై ప్రభుత్వం విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. తమ భూములు తమకు వచ్చేవరకు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని తెలిపారు.గిరిజనుల రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్కా నరసింహారెడ్డి.రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం కొండాకల్ తాండ గిరిజనులు శనివారం నుండి చేపడుతున్న రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ కమిషన్ను కలిసి వారికి న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. భారతీయ జనతా పార్టీ వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. జనార్దన్ రెడ్డి, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, శంకర్ పల్లి మండల బిజెపి మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, కొండకల్ మాజీ ఎంపీటీసీ బద్దం సురేందర్ రెడ్డి లు కూడా సంఘీభావం తెలిపారు.



# నేడు జర్నలిస్టులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు...

## సద్వినియోగం చేసుకోవాలని కోరిన టి యు డబ్ల్యూ జే

### జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు...

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**



జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు ఓ ప్రకటనలో తెలిపారు. బండారు అస్పత్రి ఆధ్వర్యంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుశ్రుత్ పర్యవేక్షణలో వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ప్రస్తుత రోజుల్లో చాలామంది జర్నలిస్టు వృత్తిపరమైన ఒత్తిడిలకు లోనై గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత గుండె సంబంధిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉచితంగా ఈసీజీ, 2డి ఈకో, ఆర్ బి సి లతోపాటు అవసరమైన ఇతర వైద్య పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. వివేకానంద నగర్ లోని బండారు ఆసుపత్రిలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. జర్నలిస్టులు దీనిని సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలను చేయించుకోవాలని కోరారు.

# అన్నారం షరీఫ్ ఉత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం బాబా షరీఫ్ దర్గా లో ఈనెల 16, 17, 18 రోజులలో జరిగే ఉర్సు ఉత్సవాల సందర్భంగా హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు నందు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమక్షంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారం షరీఫ్ దర్గా సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు నీ టోపీ పెట్టి, పూలమాల వేసి శాలువాలతో సత్కరించారు...ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాటోతూ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు వెంకట్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు మోటాపోతుల సారంగం అన్నారం గ్రామ పార్టీ అధ్యక్షుడు గౌడుగు రమేష్, పర్వతగిరి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌడుగు వినయ్, వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొక్కల ప్రమోద్, అన్నారం గ్రామ కాంగ్రెస్ నాయకులు రాజబాబు, మధు, రవి, భాస్కర్, యాకయ్య, చురుపాక ప్రభాకర్, అన్నారం దర్గా షరీఫ్ ఇమాములు భాషా, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతినికేతన్ లో ముగ్గుల పోటీలు.

**తెలుగు వెలుగు ప్రతినిధి**



సదాశివపేట పట్టణం నందు శాంతినికేతన్ విద్యాలయం లో విద్యార్థులకు రంగవల్లి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో ప్రథమ ద్వితీయ బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరవింద శ్రీ మాట్లాడుతూ విద్యార్థులు వేసిన ముగ్గుల్లో ఎన్నో రకాల రంగులు ఉన్నాయి అదేవిధంగా భారతదేశంలో కూడా అనేక మతాలు కులాలు వర్గాలు వర్ణాల ప్రజలు జీవిస్తూ సుఖశాంతులతో ఉంటున్నారు అదేవిధంగా ఈ ముగ్గుకు రంగులు ఎంత శోభ ఇచ్చాయో అలాగే విద్యార్థులు కూడా కలిసిమెలిసి ఉండి ఉత్తమ విద్యను అభ్యసించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి అని అన్నారు. తల్లిదండ్రులు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మీ చిన్నారులు గాలిపటాలు ఎగురేసే ముందు జాగ్రత్తలు చెప్పాలి మేడలపై గాలిపటాలు ఎగిరేసే ముందు రకరకాల ఇబ్బందులు కలుగుతాయి కాబట్టి ఇబ్బందులు లేకుండా గాలిపటాలు ఎగర వేసుకోవాలి సూచించారు. శాంతినికేతన్ విద్యార్థులకు పోశకులకు శ్రేయోభిలాషులకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి బహుమతులు అందించారు సీనియర్స్ మొదటి బహుమతి %చీ% శ్రీనిధి 2వ బహుమతి %ు% సారికారెడ్డి 3 బహుమతి రోహిణ జూనియర్స్ నందు మొదటి బహుమతి %జూ% రీతిక 2వ బహుమతి. %+% అక్షిత గౌడ్ 3వ బహుమతి %+% వైష్ణవి ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు




## కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్ లేకుండా

# శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి

## ఏడాది పాలనలో అభివృద్ధి శూన్యం కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంజూరు చేయించిన అభివృద్ధి పనులు పూర్తి చేయలేనీ అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం

### యాసంగి సాగు నీరు నిలిపి రైతుల నోట్లో మట్టి కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

**వనపర్తి ప్రతినిధి జనవరి 11**

**తెలుగు వెలుగు న్యూస్**



కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనా అంతా అసమర్థ అవినీతితో కొనసాగిందని బి.ఆర్.ఎస్ నాయకులు విమర్శించారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఇంటిలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశములో పలువురు నాయకులు మాట్లాడారు.జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత వల్ల రైతులకు యాసంగికి సాగునీళ్ళు ఇవ్వడం లేదని కె.సి.ఆర్ హయాములో ఒక లక్ష 24వేల ఎకరాలకు వానకాలం,యాసంగికి నీళ్ళు ఇచ్చామని గుర్తు చేశారు.ఇద్దరు క్యాబినెట్ మంత్రులు సారధ్యం వహిస్తూ జిల్లా సాగు విస్తీర్ణం ఎంత నీటి వాడకం ఎంత అంచనా వేయకపోవడం వారి అసమర్థత అని తీవ్రంగా విమర్శించారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముందు చూపుతో పాలమూరు రంగారెడ్డి,ఎదుల రిజర్వాయర్ ఏలూరు రిజర్వాయర్ పూర్తి చేసి సాగు నీళ్ళు అందించిన ఘనత నిరంజన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు.జిల్లా మంత్రులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి వాస్తవ పరిస్థితులు తాము చేసిన తప్పులను రైతులకు చెప్పి క్షేమాపణ కోరాలని డిమాండ్ చేశారు.మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో కరెంట్ 7గంటలు మాత్రమే వచ్చేదని రైతులు ట్రాఫర్స్ కాలిపోయి,పాము కాట్లకు గురై మరణించే వారని అటువంటిది కె.సి.ఆర్ ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రభుత్వంలో 24గంటల నాణ్యమైన కరెంట్ ఇచ్చి రైతులను కన్న బిడ్డలుగా కాపాడారని అన్నారు.కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అనాడు 24 గంటలు కరెంట్ వస్తలేదని మొత్తుకున్నారు మరి మీ హాయంలో ఎక్కడ 24 గంటల కరెంట్ వస్తాలేదు దీనికి మీరు సమాధానం చెప్పాలి డిమాండ్ చేశారు.డిప్యూటీ సి.ఎం మంచి అవగాహన కలిగిన వారని వారిని తప్పుదోవ పట్టించిన టెండర్ లేని సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేయించారని ఆరోపించారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఈ నియోజకవర్గంలో అనేక సబ్ స్టేషన్ లు మంజూరు చేయించి రైతులను కాపాడారని అన్నారు.తల్పునూర్ ఎదుల సబ్ స్టేషన్ లు కూడా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పూర్తి చేశారని అంటూ వాళ్ళ ప్రారంభం మంది పైసలతో మంగళ హారతులు పాడినట్లు ఉందని ఎద్దేవా చేశారు.జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం అని ఎక్కడ వేసినా గొంగడి అక్కడే ఉందని ఎద్దేవా చేశారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హయాములో మంజూరైన పాలిటెక్నిక్ దురస్తు జె.ఎన్.టి యు ఐ.టి.టవర్, రోడ్ల విస్తరణ ఏడాది అయిన అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. కొత్త నిధుల ఊసులేదు కాబట్టి మాజీ మంత్రి మంజూరు చేయించిన బైపాస్,మార్కెట్ యార్డ్, ఐ.టి.టవర్ వంటివి పూర్తి చేసి మీ చిత్తశుద్ధి నిరూపించు కోవాలని డిమాండ్ చేశారు.జి.ఓ 46ఎత్తివేసి అర్హులైన అందరికీ ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సి.యం.2లక్షల ఉద్యాగాల ఇస్తామని యువతను మోసం చేశారని దుయ్యబట్టారు. ఎస్ డిఎఫ్ నిధులు 50కోట్లు ఖర్చు చేయలేని దీనస్థితి ప్రభుత్వానిది అని జె.ఎన్.టి.యు కు వచ్చిన 32కోట్లు ఖర్చు చేయలేని దీనస్థితి ప్రభుత్వానిది అని ఘాటుగా విమర్శించారు.మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ మాట్లాడుతూ రుణ మాఫీ 2లక్షల వారికి అందరికీ చేస్తామని ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు.కె.సి.ఆర్ లక్ష రూపాయల రుణ మాఫీ 32వేల కోట్లతో పూర్తి చేస్తే..రేవంత్ ప్రభుత్వం 40లక్షల రైతుల రుణ మాఫీ కోసం కేవలం 17వేల కోట్లు కేటాయించి రైతులకు అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. ఎకరానికి రైతు భరోసా 15వేలు అని చెప్పి 12వేలు ఇచ్చి రైతులను మోసం చేశారని బోనస్ 500రూపాయలని మోసం చేసిందని అన్నారు.వెంటనే శ్వేతపత్రం విడుదల చేసి రైతులకు క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మహిళకు 2500 వృద్ధులకు 4000ఇస్తామని మోసం చేశారని స్థానికి సంస్థల ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న బి.లక్ష్మయ్య,పి.కురుమూర్తి యాదవ్,పి.రమేష్ గౌడ్, గంధం. పరంజ్యోతి,రఘుపతి రెడ్డి,జగన్నాథం నాయుడు, వెంకటస్వామి,నందిమల్ల అశోక్ రాళ్ళ.కృష్ణయ్య, దొడ్ల.రాములు,కె.మాణిక్యం,మాధవ్ రెడ్డి,రఘుపతి రెడ్డి గౌడ్ నాయక్,కుమార్ యాదవ్ చిట్యాల.రాము, జోహెబ్ హుస్సేన్,మహేశ్వర్ రెడ్డి, వజ్రాల.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురు పీఠం దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత

## గూడూరు గ్రామానికి చెందిన అరగొండ అభిలాష్

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

జిల్లాలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లబోతున్న మండలంలోని గూడూరు గ్రామంలో గుంటూరు శ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ ఆశీస్సులతో శ్రీ గురుపీఠం ఫౌండర్ అండ్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వ ర్యంలో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీగురుపీఠం నిర్మాణం లో భాగంగా తనవంతు సహకారంగా గూడూరు గ్రామానికి చెందిన అరగొండ నారాయణ, కిష్టమ్మ దంపతుల కుమారుడు అభిలాష్, స్వంతంగా 10 వేల రూపాయల విరాళాన్ని శ్రీగురు పీఠం ట్రస్ట్ కు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడ ఆధ్యాత్మికతను కలిగి ఉండాలని, దైవచింతన కలిగిన ప్రవళిక సోదరుడు అభిలాష్ శ్రీగురుపీఠం నిర్మాణానికి సహకారం అందించినందుకు భగవంతుడు అరగొండ అభిలాష్ కుటుంబానికి ప్రతి నిత్యం ప్రశాంతమయ జీవితం అందించాలని, భవిష్యత్లో మరిన్ని సేవాకార్యక్ర మాలను చేపట్టాలని కోరుకుంటున్నట్లు ఆయన అన్నారు.



# బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేత

## తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు బాధిత కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో ఆసరాగా నిలుస్తాయని ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అన్నారు. మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన గంగాల శైలజకు ప్రభుత్వం నుండి మంజూరు అయిన 48 వేల రూపాయల చెక్కును మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త శనివారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా తాజా మాజీ జడ్పీటీసీ మహేష్ గుప్త మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడే బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఆర్థికంగా కొంత ఊరటనిస్తాయని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో బసంపల్లి పోచ గౌడ్ వంజరి కొండల్, ఒర్రె శ్రీనివాస్,యాదవ్ దొడ్ల అశోక్, దేవేందర్ గౌడ్,కోవూరి వెంకటేష్,త్రినేష్ గౌడ్,ఖదీర్,ముద్దగల రాజు వజ్జ శ్యామ్ వజ్జ హరీష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మార్కెటు చైర్మన్ కుమారుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ నాయకులు

## శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ నాయకులు

**తెలుగు వెలుగు జనవరి 11**

శంకర్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ చేర్మెన్ సభవత్ రాజు నాయక్ కుమారుడు రాజేష్ నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొండకల్ బి ఆర్ ఎస్ నాయకులు కైలాష్ ఎండీ నాయమ్



# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల అంత్యక్రియలలో పాల్గొన్న

## ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా మృత్యువు%శ్రీ% లారీ రూపంలో దూసుకొచ్చి శుక్రవారం అల్లీపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పిట్ల నాగరాజు, కమ్మరి దుర్గాప్రసాద్ మృత్యువాత పడిన విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి శనివారం అల్లీపూర్ గ్రామంలో జరిగిన యువకుల అంత్యక్రియలలో పాల్గొన్నారు. అంతకు ముందు తమ కుమారులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మరణించడం బాధాకరమని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా చెల్లించి, అన్నివిధాలా అండగా నిలవాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి సహకారం అందేలా తప్పకుండ కృషి చేస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ సర్పంచ్ సుగుణ శ్రీనివాస్, చింతకాయల యాదగిరి,సాదు రాములు, పిట్ల గోపాల్, శివరాములు, తదితరులు పాల్గొన్నారు.



# మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ 3వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్ గ్రామ సమీపం లోని మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ 3వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.తొలుత విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ నడుమ పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే నాగరాజు కి యాజమాన్యం వారు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికి అనంతరం విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు..అనంతరం ఎమ్మెల్యే చైర్మన్, అధ్యక్షులు డైరెక్టర్స్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం స్కూల్ చైర్మన్ డైరెక్టర్లు ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు నీ బహుమతి ప్రధానం చేసి శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడు విద్యార్థుల ఖర్చు వ్యయంతో మాంటిస్సోరి స్కూలుకు పంపడం ఆ పిల్లలు యొక్క కలలను వారి యొక్క సహకారాన్ని చేసుకోవడానికి ఎంతో మంది తల్లిదండ్రులు తమ శక్తినంత కృషి చేసి వారిని ప్రైవేట్ స్కూల్లో పంపించి ఒక మంచి ఎడ్యుకేషన్ అందిస్తున్న ఒక మాంటిసోరీస్ స్కూల్లో చాలా ధన్యవాదములు చాలా చక్కగా ఉంది పేరు మాంటిసోరిసే అంటే బహుశా ఈ పేర్లు గొప్పతనం లర్నింగ్ అండ్ కోలాబరేటివ్ ప్లే అంటే చాలా చక్కనైన ఈ యొక్క స్కూల్ పేరుతో ఈ విజయ పరంపర ప్రారంభమైంది ఇల్లందు నుండి ప్రారంభం చేసిన అని చెప్పారు ఆనందంగా వ్యక్తం చేస్తున్నాను వారి పిల్లలు ఇక్కడ చదువుతున్నారని నేను భావిస్తున్నాను అందరి సహకారంతో అందరి ఆశీర్వాదంతో నేను ఎమ్మెల్యేగా గెలవడం నా యొక్క గెలుపులో మొదటి రోజే చెప్పాను నేను ఎక్కువ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ మెడికల్ అండ్ హెల్త్ అగ్రికల్చర్ తర్వాత డెవలప్మెంట్ చేస్తాను నేను గెలిసిన మొదటి రోజు లోనే చెప్పాను తప్పనిసరిగా ఆ దిశగా పోతున్నాం ప్రతి ప్రభుత్వ పాఠశాల, హాస్టల్ కూడా నేను తనిఖీ చేస్తూ వెళ్తూ బడుగు బలహీన వర్గాల పిల్లల అన్ని వసతులు కల్పిస్తూ వారికి అండగా ఉంటూ ప్రైవేట్ స్కూల్స్ తో పోటీపడుతూ గవర్నమెంట్ స్కూల్స్ కూడా ఇప్పుడు ముందుకు వస్తున్నాయి చాలా సంతోషం. గతంలో ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ ఆ యొక్క ఉపాధ్యాయుడు అదే గ్రామంలో ఉండేవాడు వారి పిల్లలను అదే స్కూల్లో చదివించేవాడు తన జ్ఞానాన్ని సంపదను అంత కూడా ఆ స్కూల్లో చదివే విద్యార్థుల కోసం వెచ్చించేవాడు ఎలాంటి బీసీజాలలకు లేకుండా ఎలాంటి కాన్ఫిడెన్స్ అంటే పిల్లలకు తన యొక్క మొత్తం ఉన్న నాలెడ్జ్ అంతా తన కొడుకుకు ఎంత ప్రాధాన్యత ఇస్తాడో మిగతా పిల్లలకు కూడా అంత గొప్ప వ్యక్తి ఉపాధ్యాయ వృత్తి అలాంటి వ్యవస్థ నుండి దూరం వెళ్ళిపోయాము అన్నారు. గ్లోబలైజేషన్ లో పోటీ పడాలంటే ఇంగ్లీష్ అనేది చాలా ముఖ్యం డెవలప్మెంట్ చేసుకోవడం ఇక్కడున్న ఇన్స్టిట్యూషన్ లో చూస్తుంటే ఈ యొక్క ప్రాంతం అంతా కూడా చక్కటి వాతావరణంతో మొదటిగా మనం ఎంట్రెన్స్ లో ఎంటర్ కాగానే పిల్లలు వారి యొక్క మార్చ్ ఫాస్ట్, థాంక్స్ డిస్ప్లేన్ చాలా చక్కగా ఉంటుంది అన్నారు. మన పిల్లలు అమ్మాయిలు, అబ్బాయిలు చాలా చక్కటి భరత నాట్యం సాంప్రదాయంగా మన యొక్క శివపార్వతుల నాట్యం చాలా బాగా అనిపించింది.. ఒక స్కూలుకు పంపించినంక మన బాధ్యత అయిపోతుందనుకోవడం పిల్లలు ఇంటికి వచ్చినప్పుడు గానీ అంటే పిల్లల్లో ప్రవర్తన పరివర్తన ఎలా ఉందని గమనించవలసిన బాధ్యత మన



తల్లిదండ్రుల మీద కూడా ఉంటుంది అంతకంటే రెట్టింపు మన పిల్లవాడు హాలిడేస్ లో వచ్చినప్పుడు వారిని గమనించి వారు వారి యొక్క నడవడిక చాలా ఇంపార్టెంట్ ఎందుకంటే చాలా తొందరగా గ్రాఫ్ చేయగలరు చూస్తున్నాం ఈరోజుల్లో హాస్టల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కావున తల్లిదండ్రులను తప్పనిసరిగా వారికి కేటాయించవలసిన సమయం కేటాయించి వారితో మీరు తప్పనిసరిగా స్కూల్లో జరిగే కార్యక్రమాలు వారు చదివే చదువు వారు నేర్చుకునే విధానం చేసే విధానం నడవడిక అన్నిట్లో కూడా మీరు భాగస్వాములు కావాలని నేను వేదిక మీద మీ అందరిని తల్లిదండ్రులు ఎంత పెద్ద ఎత్తునవచ్చారు కాబట్టి నేను ఒకసారి మీ అందరికీ కూడా గుర్తు చేస్తున్నా. ఎందుకంటే మీరు ఇంటికి వచ్చేసరికి చాలా టీవీ ఎలక్ట్రానిక్ మీడియా చాలా పవర్ ఫుల్ అయిపోయింది దయచేసి నేను తల్లిదండ్రులకు చేసే విజ్ఞప్తి పిల్లల వారి భవిష్యత్తులో మంచి ఒక మంచి ఒక పొజిషన్ కి వచ్చే వరకు పూర్తి బాధ్యత తీసుకోవాలని ఈ సభాముఖంగా ఉపాధ్యాయులను ఉపాధ్యాయులందరిని కూడా నేను విజ్ఞప్తి చేస్తున్న పిల్లలను వారి యొక్క ఎమోషనల్ అంటే కొందరు ఫిజికల్లీ ఎమోషనల్ అయితారు కొందరు మెంటల్ ని ఎమోషనల్ ఇద్దరూ కొందరు సోషల్ అవేర్నెస్ ఉంటారు కాబట్టి వీళ్ళందర్నీ కలిపి ఇదొక దేవాలయం లాంటిది ఈ యొక్క ఇంత మంచి ఒక వృక్షం కింద వస్తున్న పిల్లలు ఈ అట్మాస్ఫియర్ లో పిల్లలు బాగు చేసే మీపైన ఎంతో గురుతారమైన బాధ్యత ఉందని గుర్తు చేస్తున్నా అలాగే స్వామి వివేకానందుడ ని గుర్తు చేస్తూ ఒక విషయం ఒక మంచి భవిష్యత్తు గల పిల్లలు ఒక భావితరానికి ఒక మంచి వ్యక్తులను చెప్పాడు. దేశ భవిష్యత్తు తల్లిదండ్రులు మీపైన అపారమైన నమ్మకంతోని అపారమైన గౌరవంతోనే మీ దగ్గరికి మీ హాస్టల్లో వేస్తున్నారు. కాబట్టి పిల్లలు మంచిగా ఒక సొసైటీకి అందించవలసిన బాధ్యత మీది అని తెలియజేస్తూ స్కూల్స్ యజమానియానికి నేను నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ అలాగే పిల్లలకు, తల్లిదండ్రులకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ మీ అందరూ కూడా మీ పిల్లల భవిష్యత్తు భావితరాలకు వారు అనుకున్న కోరికలు అన్ని కూడా సాధించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్న అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ జోస్ నేదుముద్దన్, స్కూల్ అధ్యక్షులు గంద్ర సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి కల్చరల్,వెల్ఫేర్ - స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీజేఆర్ జ్ఞాపకార్థం ముగ్గుల పోటీ కార్యక్రమం ఏర్పాటు

**కూకట్పల్లి (తెలుగు వెలుగు ప్రతినిధి)**

ముగ్గుల పోటీ కార్యక్రమము మహిళలు సంతోషంగా పాల్గొని వారి వారి ఆలోచనలు అనుగుణంగా వివిధ రకాల ముగ్గులు వేయడం జరిగింది. అందులో ఒకటి నుంచి ఆరు వరకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాటిస్పేట్ చేసిన ప్రతి ఒక్కరికి గిఫ్ట్ బాక్స్ లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రేష్మ, లక్ష్మి, జోజమ్మ, మారుతి, తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంజీవరావు, రాజేష్ గౌడ్, ఫణింద్ర కుమార్, పిడికిటి గోపాల్ చౌదరి,రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు..





## మృతురాలికి నివాళులు అర్పించిన

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి జనవరి 11 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి పట్టణం శ్రీనివాసపూర్ గ్రామానికి చెందిన కొమారి చెన్నమ్మ అనారోగ్యం వల్ల మృతి చెందింది ఇట్టి విషయం తెలుసుకొని నివాళులు అర్పించిన వారి కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిదైర్యం చెప్పినారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్ రైతు సమితి అధ్యక్షులు శ్రీనివాసపూర్ నరసింహ బాబు నాయక్, సెవ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## కెపిహెచ్బి కాలనీ కల్చరల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీజేఆర్ స్మారకర్థం ముగ్గుల పోటీలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

కెపిహెచ్బి కల్చరల్,వెల్ఫేర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీజేఆర్ జ్ఞాపకార్థం ముగ్గుల పోటీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.పీజేర్ ముగ్గుల పోటీ కార్యక్రమం శేరి మమతా సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ముగ్గుల పోటీ కార్యక్రమము మహిళలు సంతోషంగా పాల్గొని వారి వారి ఆలోచనలు అనుగుణంగా వివిధ రకాల ముగ్గులు వేశారు. అందులో ఒకటి నుంచి ఆరు వరకు ఉత్తమమైన ముగ్గులను ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాటిస్పేట్ చేసిన ప్రతి ఒక్కరికి గిఫ్ట్ బాక్స్ లు బహుకరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రేష్మ, లక్ష్మి, జోజమ్మ, మారుతి, తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంజీవరావు, రాజేష్ గౌడ్, ఫణింద్ర కుమార్, పిడికిటి గోపాల్ చౌదరి,రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్‌లు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

### కూసుమంచి ఎస్సై కిషోర్ కుమార్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఆటో డ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని కూసుమంచి ఎస్ ఐ కిషోర్ కుమార్ తెలిపారు.రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా బుధవారం కూసుమంచి కేంద్రంలోని చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియమాలపై ఆటో డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలని అన్నారు. ప్రతిరోజూ తమ వాహనాల కండిషన్ చెక్ చేసుకోవాలని, ప్రయాణికులను క్షేమంగా గమ్య స్థానాలకు చేర్చాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, తక్కువ దూరం ఉన్న రాంగ్ రూట్ లో ప్రయాణించవద్దని తెలిపారు. ఆటోలు కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని,రోడ్డు మీద వెళుతున్నప్పుడు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలన్నారు.అతివేగం ప్రమాదకరమని, జాతీయ రహదారిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఆటోకు కచ్చితంగా నెంబర్ ప్లేట్ కలిగి వుండాలని, మైనర్ లకు వాహనాల ఇవ్వవద్దని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జాతీయ రహదారి భద్రత పెట్రోలింగ్ అధికారి సతీష్, చందు ,గోపి, సురేష్ పలువురు ఆటో డ్రైవర్ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## మహిళా బిల్లులో బీసీ కోటపై స్పష్టతనివ్వాలి

### బీసీ ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్.

**హుజురాబాద్ ప్రతినిధి, జనవరి 011, తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :**

హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామానికి చెందిన మండల సరితను బిసి అజాది మహిళ సమైక్య మండల అధ్యక్షురాలుగా నియమిస్తూ.. బీసీ ఆజాతి ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్,జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్ లు ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం రోజునహుజురాబాద్ మండలంలోని శాలపల్లి గ్రామంలో జరిగిన బీసీ మహిళ సమావేశంలో వారిని ఏకగ్రీవంగా నియమిస్తూ.. ఉత్తర్వులు జారీచేశారు.ఈ సందర్భంగా జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ... మహిళా బిల్లులో బీసీ కోటపై స్పష్టతనివ్వాలని,బీసీమహిళల ఐక్యతతో రాజ్యాధికార సాధన కోసం కృషి చేయాలని, గ్రామ గ్రామాన బీసీల ఐక్యతతో పోరాటాన్ని కొనసాగించాలని కోరారు. సావిత్రిబాయి పూలే,చాకలి ఐలమ్మ,సమ్మక్క సారక్కల స్ఫూర్తితో జాతీయ మహిళా బిల్లులో బీసీల వాటా కోసం పోరాటాన్ని చేస్తామని అన్నారు.అనంతరం నియమించబడిన నాయకురాలు మండల సరిత మాట్లాడుతూ...తనపై నమ్మకంతో ఈ నియామకం చేపట్టినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.బీసీల ఉద్యమ బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు.తన నియమకానికి కృషిచేసిన జిల్లా కన్వీనర్ చిలక మారి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, నాయకురాలు బింగి రాణి,బీసీ ఆజాది మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు చిందం సునీత, జిల్లా అధ్యక్షురాలు తేజశ్రీ లకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఈత సరదా ఐదుగురి యువకుల ప్రాణం తీసింది

**సిద్దిపేట జిల్లా: జనవరి 11 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

పండుగ వేళ సిద్దిపేట జిల్లా లో ఈరోజు మధ్యాహ్నం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. జిల్లాలోని మర్కుర్ మండలం కొండపోచమ్మసాగర్ డ్యాంలో పడి ఐదుగురు యువకులు మృతి చెందారు.హైదరాబాద్?కు చెందిన ఏడుగురు యువకులు డ్యాంలో ఈతకు వెళ్లారు. ప్రమాదవశాత్తు వీరిలో ఐదుగురు నీటిలో మునిగి చనిపోయారు. ఇద్దరు యువకులు ప్రాణాలతో బయట పడ్డారు. మృతులను ధనుష్(20), లక్కీ (17), దినేష్(17), తాయిలు(20), జతిన్(17) గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాలను వెలికి తీశారు. నీటి లోతును అంచనా వేయలేక పోవడంతో వారం తా మునిగి చనిపోయినట్లు భావిస్తున్నారు.మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. ప్రమాదం లో మృగంక్ (17), ఎండీ ఇబ్రహీం (17) మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. ఐదుగురి మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరంతా ముషీరాబాద్?, కవాడిగూడ, ఖైరతాబాద్, రాంనగర్?లో ఉంటున్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం**

కొండపోచమ్మ ప్రాజెక్టులో ఐదుగురు యువకుల మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు దగ్గరుండి పరిస్థితిని పర్యవేక్షించాలని, తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



## రాగపోయిన గూడెం పంచాయతీలో క్రికెట్ టోర్నమెంట్ సందడి

**భద్రాద్రి కొత్తగూడెం తెలుగు వెలుగు...**

ఇల్లందు మండలం రాగపోయిన గూడెం పంచాయతీ తంగేళ్ల గడ్డ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. స్థానిక యువకులు నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము హాజరయ్యారు.ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఆయన, వారి ఉత్సాహాన్ని అభినందించారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాసానికి ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. అనంతరం సరదాగా కాసేపు బ్యాటింగ్ చేస్తూ క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించారు.టోర్నమెంట్ ప్రారంభానికి యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమం గ్రామంలోని క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందని స్థానికులు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో రాకపోయినా గూడెం సర్పంచ్ రాము, నియోజకవర్గ నాయకులు నాయకులు భార్గవ్, యువజన నాయకులు బండి ఆనంద్, రామారావు, శేఖర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు





## ఘనంగా పద్మశాలి సేవా సమాజం క్యాలెండర్ ఆవిష్కరణ స్థానిక చేనేత సహకార సంఘ భవనంలో పద్మశాలి సేవా సమాజం.

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)

సదాశివపేట నూతన సంవత్సర క్యాలెండర్ను శ్రీ చింతా ప్రభాకర్ గారు శాసనసభ్యులు వారి చేతుల మీదుగా ఆవిష్కరించినారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి అండ్ శ్రీ అపర్ణ శివరాజ్ పాటిల్ వైస్ చైర్మన్ శ్రీ చింతా గోపాల్ మాజీ కౌన్సిలర్ సాతాని శ్రీశైలం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి మాజీ సర్పంచ్ పద్మ దుర్గయ్య రాష్ట్ర పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సీతా వైద్యం కిషోర్ జిల్లా అధ్యక్షులు కొప్పెర వెంకట హరిహర కిషన్ పుండరీకం చేనేత సహకార సంఘం అధ్యక్షులు శ్రీ చింతా ఆనంద్ పట్టణ పద్మశాలి సేవా సమాజం అధ్యక్షులు శ్రీ మేకల జనార్ధన్ ప్రధాన కార్యదర్శి ఎం ఎం మల్లేశం కోశాధికారి చింతా చంద్రశేఖర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోటా రవీందర్ ఉపాధ్యక్షులు చిలువరి వెంకటేశం కులదైవాల అధ్యక్షులు గుజ్జరి ఆంజనేయులు అటగట్ల మనోహర్ సిల్వర్ రవికుమార్ మధురాల నరసింహులు గౌరవాధ్యక్షులు శ్రీ అంబటి విశ్వనాథం అంబయ్య సార్ కోట రుక్మయ్య యువ నాయకుడు పని కృష్ణ కొంగరి ప్రభు నర్సింలు పుట్టపర్తిని బాలకృష్ణ ఆటిపాముల కృష్ణ చిలుకపల్లి రాములు కలివేముల సుభాష్ చింత ఆదర్శ్ వెంకటాపురం జీవన్ కృష్ణ రుమాండ్ల రాజు వల్ల కాటి సురేష్ పద్మశాలి కుల బాంధవులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం గావించినారు



## స్వర్గీయ పబ్బతి నరసింహారెడ్డి స్మారక వెల్టూర్ ప్రీమియర్ లీగ్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు

బి ఆర్ ఎస్ యువ నాయకులు చింత సాయినాథ్

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )

కార్యక్రమంలో పబ్బతి రత్నాకర్ రెడ్డి, సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, తొంట యాదమ్మ- కిష్టయ్య, సలావుద్దీన్, చోటు, గడ్డమీది సత్యనారాయణ, తొంత రాజు, పాండు, శ్రీను, యాదయ్య, సురేశ్, వేణు, శ్రీకాంత్ పాటిల్, శ్రీకాంత్ గౌడ్, శేఖర్ గౌడ్, మాణిక్ రెడ్డి, తదితరులు మరియు టోర్నమెంట్ ఆర్గనైజర్స్ పాల్గొన్నారు.







## విప్ర ఫౌండేషన్ ఆద్వర్యంలో సంక్రాంతి సంబరాలు

వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు విలుగు

శనివారం రోజున విప్ర ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో విప్ర బ్రాహ్మణ భవన్ నందు సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరిగినది. ఉదయం 8.30 ని.లకు భోగి మంటలతో ప్రారంభమయిన కార్యక్రమాలు వచ్చిన మహిళలు ముగ్గుల (రంగవల్లి) పోటీలలో పాల్గొన్నారు. అనంతరం విప్ర వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం మూడవ వార్షికోత్సవం సభ నిర్వహించగా సభ అధ్యక్షులుగా వల్లూరి పవన్ కుమార్ ముఖ్య అతిదులుగా గంగు ఉపేంద్ర శర్మ (అర్చక సమాఖ్య, రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్), ఎ.వి. సత్య మోహణ అధ్యక్షులు, తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి వరంగల్ జిల్ల గౌరవ అధ్యక్షులు దండపంతుల హరి హర ప్రసాద్ , నగరంలోని వివిద ప్రాంతాల నుండి వచ్చిన బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొని ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలకు బోగీ పళ్ళు పోసే సాంప్రదయాన్ని ఆచరించారు.ముఖ్య అధిదులు గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ బ్రహ్మన పరిషత్ పునరుద్దరించాలని ఆ దశలో సంఘాలు అన్నీ ప్రభుత్వం పై వొత్తిడి తేవాలని కోరారు. సత్యమొహన్ మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘాలకు తాను ఎల్లప్పుడు తన సహాయ సహకారాలు అందిస్థానని తెపిపారు. ఈ సందర్భాంగా అధ్యక్షులు వల్లూరి పవన్ కుమార్ మాట్లాడుతూ సంస్థ ఎదుగుదలకు ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలిపారు. సంఘ సబ్యులు మాట్లాడుతూ చింతలపల్లి రమా కుమారి - గణపతి శర్మ, గుళ్ళపల్లి జయ ప్రసాద్ రావు, కొయ్యడ రామచంద్ర మూర్తి, మేడ్చర్ల ధర్మేందర్ రావు, యారబాటి జ్యోతి, మాడపాటి లక్ష్మి ప్రియ, విన్నకోట రాజ్ కుమార్ పాల్గొని సంస్థ ఆర్థిక నీవేదిక సభలో ప్రవేశవెట్టారు. ఈ కార్ర్యక్రమానికి విచ్చేసిన నగరంలోని వివిద ప్రాంతాల బ్రాహ్మణ సంఘం నాయకులు ఉదయమర్రి కృష్ణ మూర్తి శర్మ (గోపాలపురం అధ్యక్షులు), చకిలం సుధాకర్ రావు హన్మకొండ అధ్యక్షులు, ముదిగొండ విశ్వనాదం అధ్యక్షులు, శ్రీ శైవ మహా పీటం, కొత్తపల్లి సంతోష్ శర్మ చండీశ్వర బ్రాహ్మణ సంఘం, అవసరాల ప్రసాద్ శర్మ చండీ పీటమ్ పంచాంగ సిద్దాంతి కు నూతన భవనంలో సత్కారం చేశారు.





## పాత్రికేయ మిత్రులకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

# ఎం ఆర్ పి ఎస్ సామాజిక ఉద్యమ నమస్సులు

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

ఎస్సీ ఏబిసిడిల వర్గీకరణ అమలుకై సాధనలో భాగంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే లక్ష డప్పుల వేల గొంతుల మహా ప్రదర్శన సభను విజయవంతం చేయడానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో జనవరి 7న కళాకారుల యాత్ర ప్రారంభం చేయడం జరిగిందని ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ గారు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎం ఆర్ పి ఎస్వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారు గత 30 సంవత్సరాలుగా మాదిగ మరియు ఉపకులాల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేయటం జరుగుతుందని అందులో భాగంగా ఈ జిల్లాలో జనవరి 7న మాదిగ కళానేతలతో కళాకారులతో ప్రారంభమైన రథయాత్ర జిల్లా లోని అన్ని మండలాలు పూర్తిచేసుకుని 10/10/2025 రోజున శుక్రవారం సాయంత్రం ముగింపు సభ నిర్వహించడం జరిగింది ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ మరో ముఖ్య అతిథులు %మీస్రా% జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మున్నూరు కాపు గారు. మాదిగ కళాకారుల సంఘం తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ కవి రచయిత మచ్చ దేవేందర్ మాదిగ వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ జూపాక శివ మాదిగ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బరిగల బాబు మాదిగ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఓనపాకల కుమార్ మాదిగ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ మాదిగ హనుమకొండ జిల్లా అధ్యక్షులు రామంచ రాజేందర్ మాదిగ రాష్ట్ర నాయకులు ఎర్ర సూర్య మాదిగ జిల్లా నాయకులు పుల్యాల నరేష్ మాదిగ జయశంకర్ భూపాలపల్లి జిల్లా %మీస్రా% జిల్లా సీనియర్ నాయకులు బొల్లి బాబు మాదిగ %మీస్రా% జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ %మీస్రా% నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ ఎం ఆర్ పి ఎస్నియోజవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్ మాదిగ ఎం ఎస్ పిజాతీయ నాయకులు మొలుగూరి మొగిలయ్య మాదిగ %మీస్రా% జిల్లా సీనియర్ నాయకులు దోర్నాల సారయ్య మాదిగ



ఎం ఆర్ పి ఎస్జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ ఎం ఆర్ పి ఎస్జిల్లా సీనియర్ నాయకులు నేరుపటీ అశోక్ మాదిగ ఎం ఆర్ పి ఎస్జిల్లా నాయకులు మంద కిరణ్ మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ ఎం ఆర్ పి ఎస్జిల్లా నాయకులు మేకల రమేష్ మాదిగ ఎం ఆర్ పి ఎస్భూపాలపల్లి మండల అధ్యక్షులు సిరుపంగ చంటి మాదిగ %మీస్రా% మండల అధ్యక్షులు ఎర్ర భద్రయ్య మాదిగ ఎం ఆర్ పి ఎస్పట్టణ అధ్యక్షులు దోర్నాల భరత్ మాదిగ ఎం ఆర్ పి ఎస్మండల నాయకులు బోడికల శ్రీకాంత్ మాదిగ మాదిగ ఉద్యోగుల సంఘం ఎం ఎస్ పిమండల అధ్యక్షులు ఒరగంటి రాజేందర్ మాదిగ యువసేన మండల అధ్యక్షులు జేరిపోతుల బిక్షపతి మాదిగ ఎం ఎస్ పి జిల్లా నాయకులు మొలుగూరి రవీందర్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ చిట్యాల మండల అధ్యక్షులు దొడ్డే శంకర్ మాదిగ గోరుకొత్తపల్లి మండల అధ్యక్షులు బట్టు శ్రీనివాస్ మాదిగ మహాదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ %మీస్రా% మండల అధ్యక్షులు జిల్లెల నాగరాజు మాదిగ జిల్లా సీనియర్ నాయకులు తుటీచర్ల దుర్గయ్య మాదిగ మలహర్రావ్ మండల్ అధ్యక్షులు కేసరపు నరేష్ మాదిగ భూపాలపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి ఒంటేరు రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## చిట్కుల్ లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి..

ఓబన్న చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించిన

నీలంమధు ముదిరాజ్.

తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి 11

ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వడ్డే ఓబన్న సేవలు మరువలేనివని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.వడ్డే ఓబన్న 218 వ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్ లోని నీలం మధు క్యాంపు కార్యాలయంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బాల్య మిత్రుడిగా ముఖ్య అనుచరుడిగా, సేనాధిపతిగా చిన్న, సన్నకారు రైతులను వేధిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబావుట ఎగురవేసిన మహనీయుడు వడ్డే ఓబన్న అన్నారు.నేటి తరం ఆ మహానియుడిని ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలన్నారు,ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంజలి దస్తగిరి,బీరాంగూడ కృష్ణ,వలేపు వెంకటేశ్, పిట్ల లక్ష్మణ్, రాజ్ కుమార్,శ్రీను, అభిరామ్,ఈశ్వర్, గోపాల్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## బీదర్ లో నిర్వహించిన ఓంశాంతి బ్లెస్సింగ్ ఫుల్ లైఫ్ కార్యక్రమంలో పాల్గొన్న

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )

కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా, రాంపూర్ కాలనీలో బ్రహ్మకుమారిస్ (ఓంశాంతి) సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లెస్సింగ్ ఫుల్ లైఫ్ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఇంటర్ నేషనల్ మోటివేషన్ స్పీకర్ అండ్ గైడ్ అండ్ మెంటేనర్ శివాణి అక్కయ్య బీదర్ సెంటర్ వారి ఆధ్వర్యంలో బ్రహ్మ కుమారీస్ వారు నిర్వహించిన మోటివేషన్ లైఫ్ ప్రత్యేక కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పులిమామిడి రాజు మాట్లాడుతూ నేటి కాలంలో మానసిక ప్రశాంతత కొరకు ఓంశాంతి లాంటి సెంటర్లు ఎంతగానో ప్రజలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఎట్టి ప్రశాంతతను కలిగిస్తున్నటువంటి సెంట్రర్లను కొనసాగిస్తున్నటువంటి బ్రహ్మకుమారిస్ అక్కయ్యలకు, అన్నయ్యలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, తనను ఈ మహెూత్తరమైనటువంటి కార్యక్రమానికి ఆహ్వానించినందుకుగాను బీదర్ బ్రహ్మకుమారి సెంటర్ వారికి పులిమామిడి రాజు ప్రతేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్ర్యక్రమంలో సంగారెడ్డి మరియు సదాశివపేటకు సంబందించిన బ్రహ్మ కుమారిస్ వారు పాల్గొనడం జరిగింది.






## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేత

ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి

శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన టీ.అంజమ్మ కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ?51,000/బి యాభై ఒక్క వేల రూపాయల చెక్కును శనివారం నర్సాపూర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్,సత్యంగౌడ్, షేక్ హుస్సేన్, తొంట వినయ్,సద్దాం, తాజా మాజీ సర్పంచ్ గైనిబైటి శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఎంపిటిసి ఆకుల ఇందిరా శ్రీనివాస్, ఎల్లమయ్య చింత స్వామి, ఉమ్లా నాయక్ ,తదితరులు ఉన్నారులి..



## వండర్ కిడ్ ను అభినందించిన మాదిరి ప్రిథ్వీరాజ్..

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

వండర్ కిడ్ రాళ్లపల్లి అరవిందను, ఆ చిన్నారి తల్లిదండ్రులను బీఆర్ఎస్ యువనాయకుడు, ఎండీఆర్ ఫౌండేషన్ కో%-%ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ గారు అభినందించారు. నాలుగేళ్ల వయసున్న ఈ చిన్నారి తన ప్రతిభతో రికార్డులు సృష్టిస్తోంది. పటాన్ చెరు పట్టణం నందన్ ప్రైడ్ కాలనీకి చెందిన ఈ చిన్నారి అత్యంత వేగంగా ఒక్క నిమిషంలో 200 హులా హూప్ స్పిన్స్ (నడుము చుట్టూ రింగ్ ను తిప్పడం) పూర్తి చేసింది. వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అనే సంస్థ ఈ చిన్నారి ప్రతిభను గుర్తించి ఇటీవల అవార్డు అందించింది. ఈ విషయం తెలుసుకున్న మాదిరి ప్రిథ్వీరాజ్ గారు తన కార్యాలయానికి చిన్నారిని, ఆమె తల్లిదండ్రులను ఆహ్వానించారు. వారిని అభినందించి, శాలువాలతో సత్కరించారు. అరవింద భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.






## నిషేధిత ఆల్ప్రాజోలం డ్రగ్ తయారీ ముఠా గుట్టు రట్టు చేసిన

# సంగారెడ్డి జిల్లా పోలీసులు..

**సుమారు రూ 60 కోట్ల విలువ గల ఆల్ప్రాజోలం, ఆల్ప్రాజోలేతర ఆస్తులు గుర్తింపు..**

**పోలీసుల అదుపులో నిందితులు**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్**

**సంగారెడ్డి జిల్లా**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ.. గత నెల డిసెంబర్ 31న గుమ్మడిదల పోలీసు స్టేషన్ నందు నమోదైన కేసు క్రైమ్ నెంబర్ 231/2024 సెక్షన్ 8(సి) ఆర్/డబ్ల్యు 22 (సి) ఆఫ్ 29 ఎన్డిపిఎస్ యాక్ట్ నందు పరారీలో ఉన్న ప్రధాన నిందితుని కోసం దర్యాప్తు ప్రారంభించిన గుమ్మడిదల, సిసియస్ పోలీసుల పరిశోధన తెలిసిన ఏమనగా ముత్తంగి గ్రామానికి చెందిన సుధీర్ గౌడ్ అను వ్యక్తి ప్రధాన నేరస్తునిగా గుర్తించడం జరిగిందని, నిన్న తేదీ 10-01-2025, సాయంత్రం 15.50 గంటలకు ఎ 1 సుధీర్ గౌడ్ తన ఫోర్డ్ కార్ నెంబర్: టిఎస్ 15 ఈఎక్స్ 2767 లో ముత్తంగి నుండి మెదక్ వెళ్తున్నట్లుగా గుర్తించి, అతని వాహనాన్ని మంబాపూర్ గేట్ వద్ద పట్టుకుని విచారించగా సుధీర్ గౌడ్ పై కేసులో తన నేరాన్ని అంగీకరించి, ప్రస్తుతం కూడా అల్ప్రాజోలంను అమ్ముటకు గాను మెదక్ వెళుతున్నట్లుగా తెలిపినాడు.

**వివరాలలోనికి వెళితే:**

ఎ 1-గిర్మగొని సుధీర్ గౌడ్ తండ్రి నారాయణ గౌడ్, వయసు: 47 సంవత్సరాలు, వృత్తి: రియల్ ఎస్టేట్ బిజినెస్, గ్రామము: తన్వయి హోమ్స్ ముత్తంగి గ్రామం, పటాన్ చెర్వు మండలం, స్వస్థలం: పిల్లుట్టబేస్ మెదక్, జీవనోపాధి కోసం బీరంగూడలో నివాసం ఉంటూ, డబ్బు సంపాదన మీద దురాశతో 2014 సుధీర్ గౌడ్ అతని భార్య శ్రీవాణి మరియు అతని తమ్ముడు ప్రభుగౌడ్ లు కమిషన్ కు కల్లులో కలిపే నిషేధిత అల్ప్రాజోలం మత్తు మందును అమ్మే అనుభవంతో 2017 లో కానుకుంటకు చెందిన విశాల్ గౌడ్ అనే వ్యక్తిని పరిచయం చేసుకుని అతని నుండి అల్ప్రాజోలం తీసుకొని అమ్మేవారు. 2020 లో గుమ్మడిదలకు చెందిన సాయిగౌడ్ అనే వ్యక్తిని పరిచయం చేసుకుని అతని నుండి అల్ప్రాజోలం కొని అమ్మేవాళ్లు. ఆ తరువాత విశాల్ గౌడ్ ముత్తంగికి చెందిన బిశ్వేశ్వర్ సింగ్ ను పరిచయం చేయగా, అప్పటి నుండి వీరందరూ కలిసి ఈ నిషేధిత అల్ప్రాజోలం వ్యాపారం చేస్తూ.. కమిషన్ ద్వారా వచ్చే డబ్బులు సరిపోక, అట్టి వ్యాపారంలో అధిక లాభాలను చూసి, సొంతంగా వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని, బిశ్వేశ్వర్ సింగ్ కు అల్ప్రాజోలంను తయారు చేసే పద్ధతి తెలుసని సొంతంగా అల్ప్రాజోలంను తయారు చేసి అధిక డబ్బులు సంపాదించవచ్చునని, 2023లో హైదరాబాద్ శివారులోని, అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాచారం గ్రామ శివారులోని సర్వే నెంబర్ 39 గల దానిలో లక్ష్మణ్ గౌడ్, సాయి ప్రియ కెమికల్స్ కంపెనీని కొనాలని నిర్ణయించుకున్నాము, ముత్తంగికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన రాజేశ్వర్ శర్మను బిశ్వేశ్వర్ సింగ్ పరిచయం చేయగా ముగ్గురు కలిసి 2023 మే నెలలో లక్ష్మణ్ గౌడ్ కంపెనీని కొనుగోలు చేసి, అట్టి కంపెనీలో నిషేధిత అల్ప్రాజోలంను తయారు చేసే మిషనరీని ఏర్పాటు చేసుకొని, సుధీర్ డ్రైవరు బోద శశి కుమార్ సహాయంతో అల్ప్రాజోలం తయారీకి కావాల్సిన ముడిపదార్థాలను కొనుగోలు చేసి, ఒక బ్యాచ్ -50 కిలోల చొప్పున, నెలకు 1-2 బ్యాచ్ ల అల్ప్రాజోలంను తయారు చేసి కేజీ 4 లక్షల చొప్పున హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మరియు కామారెడ్డి జిల్లాలలో అమ్మి అధిక డబ్బును సంపాదించేవారు.

**నిందితుల వివరాలు:**

ఎ -1). గిర్మగొని సుధీర్ తండ్రి నారాయణ, వయస్సు: 47 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: వ్యాపారం, నివాసం ఫ్లాట్ నెం: 53, తన్వయి హోమ్స్, పటాన్‌చెరు మండలానికి చెందిన ముత్తంగి గ్రామం ఎస్.ఆర్. నెం: 2-4-57/ఎ , పిల్లుట్టబేస్, మెదక్ టౌన్ మరియు జిల్లా.ఎ -2). బిశ్వేశ్వర్ సింగ్ తండ్రి గౌరహరి సింగ్, వయస్సు: 43 సంవత్సరాలు, కులం: రాజ్‌పుత్, వృత్తి: వ్యాపారం, నివాసం ఫ్లాట్ నెం. 171, రామరాజు నగర్, పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామం. స్వస్థలం: సాలికుంట గ్రామం, జలుసర్ మండలం, బాలేశ్వర్ జిల్లా, ఒడిస్సా. రాష్ట్రం ఎ -3). రాజేశ్వర్ శర్మ జోషి తండ్రి దివంగత సత్యనారాణ శర్మ జోషి, వయస్సు: 41 సంవత్సరాలు, కులం: బ్రాహ్మణ, వృత్తి: కుల వృత్తి, నివాసం హెచ్.నెం. నెం: 2-7, పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామం. ఎ -4). గిర్మగొని శ్రీవాణి డబ్ల్యూ/ఓ సుధీర్, వయస్సు: 38 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: ఇంటి భార్య, నివాసం, ఫ్లాట్ నెం: 53, తన్వయి హోమ్స్, పటాన్‌చెరు మండలానికి చెందిన ముత్తంగి గ్రామం హెచ్.నెం. నెం: 2-4-57/ఎ , పిల్లుట్టబేస్, మెదక్ టౌన్ మరియు జిల్లా.ఎ -5). బోద శశి కుమార్ స/ఆ అంజయ్య, వయస్సు: 30 సంవత్సరాలు, కులం: ఎస్సీ (మాల), ఓసీ: డ్రైవర్, ఇంటి స్థలం నెం: 1ఎ /11, న్యూ బహార్, సహారా ఎస్టేట్ కాలనీ, ఆటో నగర్, హైత్ నగర్, హైదరాబాద్ స్థానికుడు చింతపల్లి గ్రామం, నల్గొండ జిల్లా పెద్దవూర మండలం. (అరెస్టు చేయబడిన ఎ 1 నుండి ఎ 5 లను రిమాండ్ కు తరలించడం జరుగుతుంది.) ఎ 1 నుండి ఎ 5 ల నుండి 740 గ్రాముల నిషేధిత అల్ప్రాజోలం, 3- కార్లు, 6 సెల్ ఫోన్ లు స్వాధీన పరుచుకొనైనది. వీరి వద్ద సుమారు 60 కోట్ల విలువ గల ఆస్తులు గుర్తించడం జరిగింది. ఎ -6). గిర్మగొని ప్రభు గౌడ్ తండ్రి నారాయణ, నివాసం పిల్లుట్ట బేస్, మెదక్ పట్టణం మరియు జిల్లా. ఎ -7) వట్పల్లి సంగమేశ్వర్ గౌడ్ నివాసం మెదక్. ఎ -8) విశాల్ గౌడ్ నివాసం కసుకుంట గ్రామం, ఎ -9) సాయి గౌడ్ నివాసం గుమ్మడిదల. ఎ -10) అమీర్ నివాసం మెదక్. ఎ 11) శ్రీకాంత్ నివాసం మేడ్చల్. ఎ -12) మంగ శ్రీనివాస్ గౌడ్ నివాసం మెదక్. ఎ -13) తోగిట రాజ శేఖర్ నివాసం మెదక్. ఎ -14) సుధాకర్ నివాసం కూచనపల్లి (గ్రామ) -మం14 పరారీలో ఉన్నారు.) ఎ -15) కలాలి అశోక్ గౌడ్ తండ్రి చంద్రయ్య, వయస్సు: 46 సంవత్సరాలు, కుల: గౌడ్, వృత్తి: కుల వృత్తి నివాసం ముడి మాణిక్యం గ్రామం, పుల్కల్ మండలం, సంగారెడ్డి జిల్లా. ఎ -16 లింగస్వగారి నారాయణ ముర్తి గౌడ్ స/ఓ లింగయ్య, వయస్సు: 50 సంవత్సరాలు, తారాగణం: గౌడ్, ప్రొతం: కుల వృత్తి తెర్లాల గ్రామం, ఆంధోల్ మండలం, సంగారెడ్డి జిల్లా ఎ -17 దాలరి సాయిలు ఎ రాజు స/ఓ కిష్టయ్య, వయస్సు: 51 సంవత్సరాలు, తారాగణం : గౌడ్, ప్రొతం: కుల వృత్తి, గడిపెద్దాపురం గ్రామం, అల్లాదుర్గం మండలం, మెదక్ జిల్లా. (ఎ -15 - ఎ 17 లను 31/12/2024న అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించడం జరిగింది.)

జిల్లా ప్రజలకు విజ్ఞప్తి: ఆల్ప్రాజోలం కలిపిన కల్లు స్లో పాయిజన్ వంటిది, అనేక మంది యువకులు/విద్యార్థులు డ్రగ్స్/గంజాయి మాదకద్రవ్యాలకు అలవాటు పడి, వివిధ రకాల నేరాలు చేయడం మరియు ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం జరుగుతుంది. ఈ డ్రగ్ మహమ్మారి మత్తులో అనేక మంది విద్యార్థులు తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు, వారిని నమ్మిన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కావున యువత/విద్యార్థులు డ్రగ్స్/గంజాయి బారిన పడవద్దని సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ, టిజి-న్యాబ్, పోలీసుల విజ్ఞప్తి.జిల్లా ప్రజలకు తెలియజేసినది ఏమనగా మీ పరిసర ప్రాంతాలలో ఏదైనా అనుమానిత, రహస్య కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లైతే వెంటనే జిల్లా పోలీసులకు టిజి-న్యాబ్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. సంఘవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి, డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో మీవంతు పాత్ర ఉండాలని ఎస్పీ గారు జిల్లా ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, సిసియస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, జిన్నారం ఇన్స్పెక్టర్ నయీముద్దీన్, గుమ్మడిదల ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి, సిసియస్ ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు.







## నేడు బాలానగర్లో ముగ్గుల పోటీలు...

### కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**



సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఏటా బాలానగర్ లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ వస్తున్నామని ఈసారి కూడా నిర్వహించే ముగ్గుల పోటీల్లో ముత్యాల ముగ్గులు వేసి బహుమతులు తెలుసుకోవాలని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 4:00 గంటల నుండి ముగ్గుల పోటీలు బాలానగర్ లోని దుర్గామాత గుడి ఎదురు రోడ్డు నుండి గడ్డి చేను వరకు భారీ ఏర్పాట్లతో ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించబడుతుందని నీ తెలియజేశారు. కావున ఆసక్తి ఉన్న మహిళలు తమ పేరును ముందుగానే నమోదు చేసుకొని ముగ్గుల పోటీలో పాల్గొని మీ సృజనాత్మకతను ప్రదర్శించి బహుమతులు సొంతం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు బాలానగర్ కార్పొరేటర్ కార్యాలయం లేదా ఈ 7386585979 నెంబర్ కు ఫోన్ చేసి మీ యొక్క పేరును ముందుగానే నమోదు చేసుకోగలరని ఆవుల రవీందర్ రెడ్డి తెలియజేశారు.

## సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో నేడు ముగ్గుల పోటీలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు మహిళా సగర సంగం కమిటీ సభ్యులు తెలియజేశారు. జగద్గిరిగుట్ట శిరిడి హిల్స్ లో గల సగర సంగం కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటల నుండి ముగ్గుల పోటీలు ప్రారంభమై మధ్యాహ్నం వరకు కొనసాగుతాయని వారు తెలియజేశారు. రంగవల్లులతో అందమైన ముగ్గులు వేసి నా ముగ్గురు విజేతలకు మొదటి రెండవ మూడవ బహుమతులతో పాటు కన్సలేషన్ బహుమతులు కూడా అందజేయనున్నట్లు వారు తెలియజేశారు.



## నూతన ఫార్మేషన్ రోడ్డు పనులను మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ గారితో కలిసి పరిశీలించిన

### మాజీ ఎంపీటీసీలు పండరి రెడ్డి మరియు రామకృష్ణ

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 11**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో గత కొద్ది రోజుల క్రితం చంద్ ఖాన్ పల్లి చౌరస్తాలో గల హనుమరెడ్డి సమాధి వద్ద నుండి రాజన్న దాబా కంగ్టి రోడ్డును కలిపే బైపాస్ నూతన ఫార్మేషన్ రోడ్డును నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఈరోజు రోడ్డు నూతన ఫార్మేషన్ రోడ్డు పనులను మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ గారితో కలిసి పరిశీలించిన మాజీ ఎంపీటీసీలు పండరి రెడ్డి మరియు రామకృష్ణ ఈ కార్యక్రమంలో వారితో పాటు శంకర్ నాయక్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులతో కలిసి పరిశీలించడం జరిగింది



## మృతి చెందిన గిరిజన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

### తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

1.శివంపేట మండలం లింగోజిగూడ పంచాయతీ తాండ మూడు రోజుల క్రితం యాక్సిడెంట్ తోటి మృతి చెందిన మాలోత్ చందర్ నాయక్ ల కుటుంబానికి పరామర్శించి నా ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 10000. పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. 2.అలాగే అదే తండాలో పది రోజుల క్రితం గుండెపోటుతోటి మృతి చెందిన మాలోత్ అశ్రు నాయక్ కుటుంబాన్ని పరామర్శించినా ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి10000 పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల నాయకులు చింత స్వామి లింగోజిగూడ మాజీ సర్పంచ్ రవి మాలోత్ గోపాల్ మాలోత్ శంకర్ పిల్లుట్ల గ్రామ కమిటీ తెరస వైస్ ప్రెసిడెంట్ పిల్లి శివకుమార్ సంఘ్ర సుదర్శన్ పిల్లుట్ల గ్రామ ప్రెసిడెంట్ తెరస బుర్ర ఆంజనేయులు గౌడ్ తాండ వాసులు పాల్గొనడం జరిగింది





## మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండలం చిన్న గొట్టిముక్కల గ్రామానికి చెందిన పాంబంద ఆగమయ్య ముదిరాజ్ గత కొన్ని రోజులుగా గుండె నొప్పితో బాధపడుతూ మృతి చెందిన విషయాన్ని గ్రామస్తుల తో తెలుసుకున్న మన ఆపద్బాంధవుడు ప్రముఖ సంఘ సేవకులు జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మృతి చెందిన కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ ద్వారా తన సొంత నిధులనుండి 1. నెలకు సరిపడే నిత్యవసర సరుకులు మరియు 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. 2.అదే గ్రామానికి చెందిన గుద్దటి సర్వయ్య జీవనోపాధికై చెన్నైకి వలస వెళ్లి కూలి పని చేసి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు రైలులో నుండి కిందపడి తీవ్ర గాయాలతో బాధపడుతున్న సర్వయ్యకు చికిత్స నిమిత్తం కొరకు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 5000.వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారుకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాజీ తాజా. బాలమణి నరేందర్ ఎక్స్ ఎంపిటిసి నర్సింగారావు నాయకులు పాపయ్య చారి యాదగిరిరావు శంకర్ గౌడ్ షేక్ జమీర్ కిషన్ నాయక్ సయ్యద్ నబీం పి శ్రీనివాస్ గౌస్ పాషా పట్నం కిష్టయ్య సయ్యద్ అక్బర్ బొడ్డు అంజయ్య సయ్యద్ హఫీజ్ పి రాములు జి శివకుమార్ పి వెంకటయ్య. ఆంజనేయులు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు





## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

### తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు, కమ్మరి దుర్గ ప్రసాద్ పిట్ల నాగరాజు నిన్న ఇద్దరు కలిసి హైదరాబాద్ వెళ్లి తిరిగి ప్రయాణంలో నర్సాపూర్ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు, ఆ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న, ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి, పబ్బ మహేష్ గుప్తా, నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి, వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ఒక్కొక్క బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం నగదు, కమ్మరి దుర్గ ప్రసాద్ కుటుంబానికి, 10,000 వేల రూపాయలు, పిట్ల నాగరాజు కుటుంబానికి, 10,000 వేల రూపాయలు ఇద్దరు కుటుంబాలకు 20,000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో, తాజా మాజీ సర్పంచ్, పిట్ల శ్రీనివాస్, సాదు రాములు పిట్ల కుమార్ చింతకాల యాదయ్య గోపాల్ సాధు శ్రీను అభిలాష్ దుబ్బ రాములు తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# పి ఓ డబ్ల్యు పి వై ఎల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**తెలుగు వెలుగు ఖమ్మం**

పి ఓ డబ్ల్యూ, పి వై ఎల్, టీ యు సి ఐ , పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ,వైరాలో సంత బజారులో ప్రగతిశీల మహిళా సంఘంపి (ఓ డబ్ల్యూ )ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్ )ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ యు సి ఐ )ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్నమహిళలందరికి బహుమతులను ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర కోశాధికారి ఝాన్సీ,వైరా డివిజన్ నాయకురాలు ఎలదండి సుభద్ర,పౌర హక్కుల సంఘం (సి ఎల్ సి )జిల్లా సహాయ కార్యదర్శి డి శిరీష, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ యు సి ఐ )వైరా ఏరియా కార్యదర్శి ఎలదండి బాబు తదితరులు పాల్గొన్నారు.




# శంకర్పల్లిలో సంక్రాంతి సంబరాలు

**తెలుగు వెలుగు జనవరి 11**

శంకర్పల్లి ప్రజలకు సంక్రాంతి పండుగ జరుపుకునే యువతకు యువకులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్ శాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ పతంగులు ఎగిరేసే వాళ్లకు రిజిస్ట్రేషన్ ఆఫీస్ వెనుకాల జరుపుకోవాలని బిల్డింగ్ పైన మరియు కరెంటు స్తంభాల కు పతంగులు ఎగిరే వేయకూడదని అందరూ సంతోషంగా జరుపుకోవాలని కోరడం జరిగింది




# కలెక్టరేట్లో ఘనంగా ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి సంగారెడ్డి,జనవరి 11 :-**

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బ్రిటిష్ వారి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయ స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం లోఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిధి గా హాజరై ఒడ్డె ఓబన్న చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి ,ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం కల్పించాలనే ఆశయంతో పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న అని అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఒడ్డె ఓబన్న పాత్ర అత్యంత ప్రభావవంతమైందని గుర్తుచేశారు. నిరంకుశ బ్రిటిష్ పాలనను ఎదిరించి తన ప్రజల హక్కుల కోసం ఆత్మవిశ్వాసంతో పోరాడిన ఓబన్న వంటి నాయకుల జీవితం ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప ప్రేరణ అని ఆమె అన్నారు. తన సామాజిక వర్గాన్ని గుర్తించి, వారికి గౌరవం తీసుకురావడానికి ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన జీవితం నుంచి అందరూ స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు . బలహీనవర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి గురించి యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులకు ఒడ్డె ఓబన్న వంటి త్యాగధనుల త్యాగాలను తెలుసుకొని, దేశసేవకు అంకితమవ్వాలని పేర్కొన్నారు .బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలను కల్పించడంలో కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,సహాయ బి సి సంక్షేమాధికారి కె . భాగ్యలక్ష్మి , జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు వరికుప్పల లింగయ్య , సంఘం నాయకులు పల్లపుఅంజయ్య , వి ఏం ఎల్ చక్రవర్తి ,శ్రీనివాస్ , జైరాం ,ఆంజనేయులు ,వివిధ సంఘాలనాయకులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# రబీ సాగుకు వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు తూము ఓపెన్ చేసిన

**వ్యవసాయాన్ని పండుగ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం**

**రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**రబీ సాగు ఆశాజనకంగా ఉంది**

**ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండల కేంద్రంలో రబీ సాగు కోసం యాసంగిలో వేసే పంటలకు నీరందించడం కోసం వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు తూము ఓపెన్ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఈ సంవత్సరం సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ వర్షాపాతం నమోదై వర్షాలు సమృద్ధిగా కురవడంతో రాష్ట్రంలోని జలాశయాలన్నీ నీటితో నిండుగా ఉండి నిండుకుండలా కళకళలాడుతున్నాయి,గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ పెరగడం, ఎస్సారెస్పీలో నీరు సమృద్ధిగా ఉండడంతో సాగునీటికి ఇబ్బంది లేకుండా పోయింది. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తు ఇవ్వడంతో కరెంట్ సమస్య లేకపోవడం, సన్నాలకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలకు 500/- బోనస్ ఇస్తుండడం, రెండు లక్షల రైతు రుణమాఫీ మరియు రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం ఎకరాకు 12000 /- కీ పెంచడం వంటి తదితర కారణాల రీత్యా రబీ సాగుపై రైతుల్లో ఆశలు చిగురించాయి.దాంతో రైతులు ఈ ఏడాది రబీ సాగుకు ఎప్పుడు లేనంతగా రైతులు సిద్ధమవుతున్నారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.పంట సాగు చేసుకునేందుకు రైతులు తమ పొలాలను ట్రాక్టర్లతో దున్నిస్తూ నాట్లు వేసేందుకు రైతులు ఈ రబీ సాగుకు ఉత్సాహంతో ముందుకొస్తున్నారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు, రైతు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రైతు భరోసాతో తెలంగాణ రాష్ట్రంలో అన్నదాతలు యాసంగి సాగుకు ఏర్పాట్లు చేసుకుంటూ, పొలాలు దున్ని నాట్లు వేసేందుకు రైతులు రెడీ అవుతున్న తరుణంలో సాగుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా రబీ సాగుకు నీరు అందించడం కోసం ఈ రోజు వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు తూమ్స్ ఓపెన్ చేయడం జరిగిందని ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ



మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,కిసాన్ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవంధర్ రావు, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట టౌన్ ప్రసిడెంట్ మైసా సురేష్,కౌన్సిలర్స్ సమ్మెట సుధీర్,తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ,మార్కెట్ డైరెక్టర్స్ కర్ర మాలతి రెడ్డి,బచ్చు గంగాధర్ రావు,యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రతి బాను, ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అఫ్సర్ ,మండల కో అపేషన్ నంబర్ అన్వర్ ,పోశాల వెంకన్న గౌడ్ , బుద్ధ పెద్దన్న,పిన్నింటి అనిల్ రావు,శ్రిపాది సతీష్ ,పులి శ్రీనివాస్ , చిటూరి రాజు,బెజ్జం పాపారావు,కొండేటి బాలకృష్ణ, బండి మహేందర్ గౌడ్ ,కర్ర శ్రీనివాస్ రెడ్డి,విలాసరాపు వెంకట్ ,నాంపెల్లి యాదగిరి ,తూళ్ళ రవి, ఎంపీటీసీ సరారాపు నిరంజన్ మంజూరు, షబ్బీర్,శివరాత్రి వెంకట్ నర్స్,మండలమహిళా నాయకురాలు పాక సుజాత,రజిత రెడ్డి,ఐత సుధాకర్ ,గార్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన

**పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 11**

నారాయణఖేడ్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో శనివారం రోజున క్రీకెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు అనంతరం వారు బ్యాట్ పట్టుకొని కొద్ది సేపు ఆడి టోర్నమెంట్ ని ప్రారంభించారు.కార్యక్రమంలో వారితోపాటు లింగాపూర్ గ్రామ ప్రజలు మరియు యువకుడు తదితరులు పాల్గొన్నారు




# ఇస్నాపూర్ లోని మంజీరా లిటిల్ బుద్ధ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి11**

ఇస్నాపూర్ మంజీరా లిటిల్ బుద్ధ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు గణంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని ముందుగా మాతృమూర్తులతో జ్యోతి ప్రజ్వలన చేయించడం జరిగింది . సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో చాలా మంది మాతృమూర్తులు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా శ్రీమతి రేవతి జగన్మోహన్ గారు పాల్గొన్నారు., ముగ్గుల పోటీలో ఎన్నికైన వారికి మంచి బహుమతులు అందచేశారు. మహిళలు అనుకుంటే ఏదైనా సా దిస్తారని తెలిపారు. బోగిమంటలు, గొబ్బెమ్మలు పెట్టడం, నువ్వులు, బెల్లం, బోగిపండ్లు వేయడం సంక్రాంతి పండుగ ప్రత్యేకత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రేవతి మేడం మాట్లాడుతూ మంజీర పాఠశాలలు చక్కటి క్రమశిక్షణకు నిలయాలు ఏ పండగ అయినా చక్కటి క్రమశిక్షణతో మంచి సంస్కారంతో కార్యక్రమాలు నిర్వహించడం వారి ప్రత్యేకత అని తెలిపారు మాతృమూర్తులు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు , విద్యార్థి, విద్యార్థినులు,ప్రిన్సిపాల్ కుమారి టీచర్, అఖిలటీచర్, సోనాటీచర్, శ్వేతా టీచర్ ,వరాలక్ష్మి టీచర్, శ్రీదేవి టీచర్,ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. చివరగా ఈ కార్యక్రమాన్ని శాంతి సమావేశం తో ముగించారు.






# వివేకానంద జయంతి సందర్భంగా ఖేడ్ లో రక్తదాన శిభిరము

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 11**

ఆత్మీయ నారాయణఖేడ్, అందోల్ నియోజకవర్గ గ్రామాల పెద్దలకు యువకులు అందరికీ పేరు పేరునా నమస్కారం 12-01-2025 ఆదివారం రోజున వివేకానంద జయంతి సందర్భంగా ఖేడ్ పట్టణంలో పాత భారత్ గ్యాస్ గోదాం ప్రక్కన గల పల్లవి మోడల్ స్కూల్ నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది నారాయణ ఖేడ్ బ్లడ్ డోనర్స్ స్థాపించిన 7 సంవత్సరాలనుండి ఈరెండు మన ప్రాంతాల వారికే కాకుండా, మన ఉమ్మడి మెదక్ జిల్లా, రెండు తెలుగు రాష్టాల వారికీ హైదరాబాద్ కేంద్రంగా అత్యవసర పరిస్థితులలో రక్తం అవసరం ఉంటే నేరుగా ఆసుపత్రి కీ వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పి రక్తదానం చేస్తు అలాగే మన ప్రాంతంలో రక్తదానం పై అవగాహన కల్గిస్తూ మనం దానం చేసిన రక్తాన్ని ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు కి అందచేసి తిరిగి ఆ రక్తం మన వాళ్ళకు అవసరం ఉన్నప్పుడు వారికి బాధ్యత గా ఇప్పించడం జరుగుతుంది దాదాపు మన నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో మన ప్రాంత ప్రతీ గ్రామాలలో సేవలను అందించాము కాబట్టి అదే హక్కుగా మీ అందరికి రేపు రక్తదానం చేయండి చేయించండి అని కోరుతున్నాను.మీ ముజాహెద్ చిస్తీ వ్యవస్థాపకులు నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్




# ఎద్దుల బండి బాలుడిపై నుంచి వెళ్లడంతో బాలుడి మృతి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 11**

ఐదేళ్ల బాలుడిపై నుంచి ఎద్దుల బండి వెళ్లడంతో మృతి చెందిన ఘటన నారాయణఖేడ్ మండలంలో జరిగింది. స్థానికుల వివరాలు ప్రకారం నారాయణఖేడ్ మండలంలోని చాప్టా గ్రామ పరిధిలోని గైరాన్ తాండ కు చెందిన విజయ్ కుమార్, సుమిత్ర బాయి కుటుంబం గత కొన్నిరోజుల నుండి జీవనోపాధి లేక బంజారా సోదరుడు తమ కుటుంబముతో కలిసి వలస వెళ్లి చెరుకు నరకడానికి కర్ణాటక రాష్ట్రానికి వలస వెళ్లారు. చెరుకును కట్ చేస్తుండగా కుమారుడు నితిన్ నాయక్(5) అక్కడే ఆడుకుంటున్నాడు. చెరుకు నింపి ఫ్యాక్టరీకి ఎడ్ల బండిపై తరలిస్తుండగా అక్కడే ఆడుకుంటున్న నితిన్ నాయక్ పైనుండి చెరుకు బండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తమ కొడుకును కోల్పోయిన తల్లిదండ్రుల రోదనలు అక్కడ ఉన్నా జనాలలో కన్నీళ్లు తెప్పించాయి.మా మధ్యలోనే ఆడుకుంటూ ఉన్నా మా కొడుకును ఆ భగవంతుడు మా మధ్యలో నుండి తమ కొడుకొని తీసుకెళ్లాడని ఆవేదన వ్యక్తం చేశారు. నితిన్ నాయక్ గారి మరణ వార్త విన్నా చాప్టా గైరాన్ తాండలో విషాదఛాయలు అలుముకున్నాయి



# రైతులను నమ్మించి మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ

-కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్

-అంబేడ్కర్ ఇచ్చిన హక్కులను కాలరాస్తుంది కాంగ్రెస్ పార్టీ

-ఆశ పడితే గోస పడతాం అన్న కేసీఆర్ మాట నిజమైంది.

-స్థానిక ఎన్నిల లబ్ధి కోసమే రైతు భరోస ప్రకటన

- అందోల్ మాజీ ఎమ్మెల్యే వంటి క్రాంతి కిరణ్



**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ జనవరి 11**

ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందని, స్వయంగా ఆరు గ్యారంటీలను ప్రకటించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల మాటలు నీటి ముటల వలె తేలిపోయాయని అందోల్ మాజీ ఎమ్మెల్యే వంటి క్రాంతికిరణ్ ఆరోపించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఎకరానికి రూ.10వేల రైతు బంధు ఇవ్వగా, తాము ఎకరానికి రూ.15వేలు ఇస్తామని మాయ మాటలతో రైతులను మబ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రూ.15వేలకు బదులుగా రూ 12వేలు ఇస్తామని రైతన్నకు వెన్నుపోటు పొడిచిన వైఖరిని నిరసిస్తూ టేక్మాల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రైతులు పెద్ద ఎత్తున టేక్మాల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇచ్చి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతికిరణ్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని బాండ్ పేపర్పై రాసి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు మాయ మాటలు చెప్పిన వారు ఇప్పుడు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. రూ. 2లక్షల రుణమాఫీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ చెప్తున్నప్పటికిని ఇప్పటికి చాలా గ్రామాల్లో రుణమాఫీ కాలేనివారు చాలా మంది ఉన్నారని, అందులో అనవసరంగా కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోయామని కాంగ్రెస్ కార్యకర్తలే బాధపడుతున్నారని తెలిపారు. కేసీఆర్ సార్ ఇచ్చిన రైతు బందు వస్తలేదని, కేసీఆర్ కిట్టు వస్తలేదని, కల్యాణ లక్ష్మి తులం బంగారం వస్తలేదన్నారు. ఈ వర్షకాలం వరి ధాన్యం కొనుగోలులో సగానికిపైగా దాన్యం దళారుల పాలైందన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ప్రభుత్వంపై నమ్మకం లేని రైతులు దళారులను ఆశ్రయించి ధాన్యాన్ని అమ్ముకున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో 24గంటలు వ్యవసాయానికి కరెంటు ఇస్తే ఇప్పుడు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి నెలకొందన్నారు. కేసీఆర్ సార్ చెప్పినట్లు ఆశ పడితే గోస పడతాం అనే విషయం నిజమైందన్నారు. ఇప్పుడు ఇస్తామంటున్న రైతు భరోసా కూడా కేవలం స్థానికల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేసిన ప్రకటన తప్ప రైతుల శ్రేయస్సు కోసం చేసిందికాదన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రజలకు ఇచ్చిన హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు కూడా మోసపోతే మరో నాలుగేళ్లపాటు ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తుందన్నారు.

# కబ్జా భూముల్లో దివ్యాంగుల కాలనీ కట్టాలి: బండి

**సిరిసిల్ల,జనవరి11తెలుగు వెలుగు:**

ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు కొంపలు ముంచారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపణలు చేశారు. కబ్జా భూములను స్వాధీనం చేసుకొని దివ్యాంగులకు కాలనీ కట్టాలని డిమాండ్ చేశారు. రాజన్నసిరిసిల్ల పర్యటనలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇష్టాను రీతిన మాట్లాడితే సమాజం గుర్తించదని, పదవి ప్రజలు పెట్టిన భిక్ష అని బండి సంజయ్ తెలిపారు. ధరణితో ఓ కుటుంబం లాభపడిందని, కబ్జా భూములు స్వాధీనం చేసుకోవడంలో అధికారులు వెనుకడుగు వేయొద్దని ఆయన కోరారు. ఈ విషయంలో మా సహకారం ఉంటుందని బండి స్పష్టం చేశారు.



# కనౌజ్‌లో ఘోర ప్రమాదం

## కూలిన నిర్మాణంలో ఉన్న రైల్వే పైకప్పు

**లక్నో,జనవరి11తెలుగు వెలుగు:**

ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. కన్నౌజ్ రైల్వే స్టేషన్ లో నిర్మాణంలో ఉన్న భవనం పైకప్పు ప్రమాదవశాత్తూ కూలిపోయింది. దీంతో పలువురు కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. సమాచారమందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద కనీసం 20 మంది చిక్కుకుని ఉండొచ్చని ప్రాథమిక సమాచారం. ఇప్పటివరకు ఆరుగురిని కాపాడి ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద వారిని వెలికి తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనుల్లో భాగంగా పలు నిర్మాణాలు చేపట్టారు. ఈ క్రమంలోనే శనివారం మధ్యాహ్నం రెండో అంతస్తులో ఉన్న పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. భారీ శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ఘటనపై యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. క్షతగాత్రులకు తక్షణమే మెరుగైన వైద్య సాయం అందించాలని సూచించారు.

# భవితాలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ముందస్తుగా నిర్వహించారు విద్యార్థినులు వేసిన ముగ్గులు నేలమ్మను పలకరించాయి చుక్కలతో వేసిన రంగవల్లులు మధ్య గొబ్బెమ్మలు చెరుకు గడులు భోగి మంటలు సంక్రాంతి శోభను ముందే తెచ్చాయి విద్యార్థులు వేసిన ముగ్గులకు ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి మరియు ప్రథమ బహుమతిగా శివాని ద్వితీయ బహుమతిగా వైష్ణవి తృతీయ బహుమతిగా హర్షిత వాగ్దేవి ఎంపికయ్యారు అలాగే విద్యార్థులు గాలిపటాలను ఎగురవేయడం జరిగిందిఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బాలరాజు డైరెక్టర్ మధుకర్ రెడ్డి రాజు అధ్యాపకులు మల్లేశం నిలోపత్ రెడ్డి సుజాత సంతోషి మంజుల లలిత కే విజయలక్ష్మి ఎస్ విజయలక్ష్మిపావని నికిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు










# సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

## భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి

## కాంగ్రెస్ దాడిని ఖండించిన కెటిఆర్, హరీష్ రావు

**భువనగిరి/హైదరాబాద్,జనవరి11తెలుగు వెలుగు:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారాస భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచెల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ భువనగిరిలోని భారాస కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారాస కార్యాలయంపై దాడి చేసి కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. అనంతరం కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఇదిలావుంటే యాదాద్రి భువనగిరి జిల్లా భారాస పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని ఆక్షేపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న భారాస కార్యకర్తలు, నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ.. అరాచకాలకు చిరునామాగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారాస కార్యకర్తలు, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలతో పాటు వారి వెనకున్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. 'ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాడులు చేసే సంస్కృతిని ఎక్కువైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడి చేస్తే, ఆ పార్టీ నాయకులు భౌతికదాడులకు పాల్పడుతున్నారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా మీ ప్రజాపాలన?' అని హరీశ్ రావు ప్రశ్నించారు.



# చింతలూరు గ్రామంలో వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ జనవరి 11**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చింతలూరు గ్రామంలో వడ్డే ఓబన్న రేనాటిస్వాతంత్ర సమర యుద్ధ వీరుని జయంతి వేడుకలు జరిపారు ఓబన్న చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకుని ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఇట్టి కార్యక్రమంలో వడ్డెర సంఘం అధ్యక్షులు అల్లెపు రాజం రాములు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ప్రభాకర్ మోహన్ రావు రాజు రెడ్డి నాయక్ వడ్డెర యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




# శ్రీ సరస్వతీ శిశు మందిర్ సదాశివపేట్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

శ్రీ సరస్వతీ శిశు మందిర్ సదాశివపేట్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు గణంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ముందుగా మాతృమూర్తులతో జ్యోతి ప్రజ్వలన చేయించడం జరిగింది . సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో 87 మంది మాతృమూర్తులు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా శ్రీమతి అపర్ణ, పాటిల్ (మున్సిపల్ చైర్ పర్సన్) పాఠశాల సభ్యులు పురం రజినీ, పాఠశాల కమిటీ అధ్యక్షులు , అమ్రాది రాచప్ప అన్నపూర్ణ మరియు పాఠశాల కార్యదర్శి సరాఫ్ శ్రీనివాస్ క్రియాశీల సభ్యులు తంగడపల్లి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు , జై భవాని షాపింగ్ మాల్ వారు ముగ్గుల పోటీలో ఎన్నికైన ఐదుగురికి మంచి బహుమతులు వీరి చేతుల మీదుగా పోటీలలో - గెలుపొందినటువంటి శిరీష నంది కంది ప్రథమ బహుమతి. విషాల సదాశివపేట ద్వితీయ. మాధవి సదాశివపేట తృతీయ మీన (నిజాంపూర్ నాలుగో బహుమతి), రమాదేవి (గొల్లగూడెం ఐదవ బహుమతి), వినోద (సదాశివపేట ఆరవ బహుమతి ) శ్రీమతి సునీత నాగరాజు. (గొల్లగూడెం ఆరవ బహుమతి) బహుమతులను అందజేసారు. పురం రజినీ మాతృమూర్తులందరికి ధన్యవాదములు తెలిపారు. మహిళలు అనుకుంటే ఏదైనా సా దిస్తారని తెలిపారు. బోగిమంటలు, గొబ్బెమ్మలు పెట్టడం, నువ్వులు, బెల్లం, బోగిపండ్లు వేయడం సంక్రాంతి పండుగ ప్రత్యేకత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ సరస్వతీ శిశు మందిరాలు చక్కటి క్రమశిక్షణకు నిలయాలు ఏ పండగ అయినా చక్కటి క్రమశిక్షణతో మంచి సంస్కారంతో కార్యక్రమాలు నిర్వహించడం వారి ప్రత్యేకత అని తెలిపారు మాతృమూర్తులు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు , పాఠశాల ప్రధానాచార్యులు తమ్మలి సంగమేశ్వర్ , మాతాజీలు విద్యార్థి విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. చివరగా ఈ కార్యక్రమాన్ని శాంతి సమావేశం తో ముగించారు.





# సమాచారాన్ని తొక్కిపెట్టాలను కోవడం దారుణం : కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 11 తెలుగు వెలుగు:**

సుంకిశాల ఘటనపై విజిలెన్స్ నివేదికను సమాచార హక్కు చట్టం కింద ఇవ్వకుండా తొక్కిపెట్టడం దారుణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఒక నిర్మాణ సంస్థ చేసిన ఘోర తప్పిదాన్ని.. దేశ రక్షణకు సంబంధించిన సమాచార హక్కు సెక్షన్లతో ముడిపెట్టి దాచడం మరింత విడ్డూరమని కేటీఆర్ ధ్వజమెత్తారు. మేఘా సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలనే కమిటీ రిపోర్ట్‌ను ప్రభుత్వం రహస్యంగా ఉంచడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్ మేఘా కృష్ణారెడ్డికి మధ్య కుదిరిన చీకటి ఒప్పందమే అని కేటీఆర్ పేర్కొన్నారు. సుంకిశాలలో మేఘా సంస్థ నిర్లక్ష్యం వల్ల రిటైనింగ్‌వాల్ కూలి రూ. 80 కోట్ల ప్రజాధనానికి నష్టం వాటిల్లింది. హైదరాబాద్‌లో పెరుగుతున్న తాగునీటి అవసరాలు తీర్చే సంకల్పానికి గండిపడింది. నిర్మాణ లోపం బయట పడుతుందనే భయంతోనే కమిటీ నివేదికను బహిర్గతం చేయడానికి కాంగ్రెస్ సర్కారు జంకుతోంది. సమాచారాన్ని దాచడం అంటే జరిగిన తప్పును ఒప్పుకున్నట్టే కదా అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేఘా సంస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ అని దుమ్మెత్తిపోసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్లేటు ఫిరాయించారు. తన జేబు సంస్థగా మార్చుకుని ఢిల్లీ పెద్దల ధనదాహాన్ని తీర్చేందుకు పావుగా వాడుకుంటున్నారు. బ్లాక్‌లిస్టులో పెట్టాల్సిన మేఘా సంస్థకు, మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి రూ.4,350 కోట్ల కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును (%ఉబఊఁ జూతీశీ ఉబశీ%) కేక్ కోసినట్టు చెరిసగం పంచిపెట్టి భారీ కుంభకోణానికి తెరతీశారు. ఇప్పటికైనా సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను మానుకోవాలని, సుంకిశాల ఘటనపై ప్రభుత్వం చేపట్టిన విచారణ నివేదికను బహిర్గతం చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.



# అయోధ్య రామ మందిరానికి తొలి వార్షికోత్సవం

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ,జనవరి 11 తెలుగు వెలుగు:**

అయోధ్యలో కొత్త నిర్మించిన రామ మందిరంలో రామ్‌లల్లాను ప్రతిష్టాపన చేసి ఏడాది కావొస్తోంది. ఈ నేపథ్యంలో తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు గ్రీటింగ్స్ తెలిపారు. ఎక్స్ అకౌంట్‌లో ఆయన పోస్టు చేస్తూ.. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతకు గొప్ప వారసత్వంగా ఈ ఆలయం నిలుస్తుందని ఆయన అన్నారు. ఎన్నో శతాబ్దాల త్యాగాలు, పోరాటాల ద్వారా ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. నూతన భారత్‌ను నిర్మించే అంశంలో ఈ దివ్య, భవ్య అయోధ్య రామాలయం దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు.



# హైదరాబాద్ తరవాత వరంగల్‌లో రియల్ బూమ్

## క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**వరంగల్,జనవరి11తెలుగు వెలుగు:**

హనుమకొండ జిల్లాలో 3వ ఎడిషన్ క్రెడాయి వరంగల్ ప్రాపర్టీ షోను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. క్రెడాయి ప్రాపర్టీ షో మూడవ ఎడిషన్ వరంగల్ లో విజయవంతంగా నిర్వహిస్తున్న క్రెడాయి ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ తరువాత వరంగల్, హనుమకొండ, కాజీపేట మూడు సిటీ లు కలిసి అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు.. ఇటీవలే ఈ ప్రాంతంలో ఆరు వేల కోట్లతో ముఖ్యమంత్రి అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రాపర్టీ షో జరుగుతుంది అంటే వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంత వాసులు తాము కోనాలనుకున్న ప్రాపర్టీ ఎక్కడికో వెళ్లకుండా ఇక్కడే మనకి నచ్చింది తీసుకోవచ్చన్నారు . ఉత్తర దక్షిణ భారతదేశంలో కలిపే రైల్వే జంక్షన్లు వరంగల్ లో ఉన్నాయని, రాబోయే కాలంలో వరంగల్ నగరానికి ఎయిర్‌పోర్ట్ రాబోతుందని, వైద్య రంగంలో కాకతీయ మెడికల్ కాలేజి ఎంజీఎం లాంటి ప్రభుత్వ హాస్పిటల్ లు ఉన్నాయన్నారు. కాకతీయ యూనివర్సిటీ , నిట్ లాంటి విద్యాసంస్థలు ఉన్నాయని, టెంపుల్ టూరిజం లో సమ్మక్క సారలమ్మ ఆలయం , రామప్ప ఆలయం ,వెయ్యి స్థంభాల గుడి ఉన్నాయన్నారు. వరంగల్ హనుమకొండ కాజీపేట లో మరింత అభివృద్ధి చెందడానికి చుట్టూ జాతీయ రహదారులు ఉన్నాయని, క్రెడాయి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతానన్నారు. నియోజకవర్గ రెండు మండలాలు ఈ జిల్లాలో ఉన్నాయి..నేను జిల్లా మంత్రిగా మీకు అండగా ఉంటానని పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ ఛైర్పర్సన్ బండా ప్రకాశ్ , ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ మేయర్ గుండు సుధారాణి,కూడా చైర్మన్ ,ఇనగాల వెంకట్ రామిరెడ్డి , క్రెడాయి ప్రతినిధులు పాల్గొన్నారు.



# గుల్మార్గ్‌ను కప్పేసిన మంచు

## ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్న పర్యాటకులు

**శ్రీనగర్, జనవరి 11 తెలుగు వెలుగు:**

శీతాకాలం కావడంతో హిమాలయాలకు అనుకుని ఉన్న జమ్ముకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాల్లో జోరుగా మంచు కురుస్తున్నది. దాంతో ఆయా రాష్ట్రాల్లోని పలు పర్యాటక ప్రాంతాలను మంచు దుప్పటి కప్పేసింది. దాంతో పర్యాటకులు ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. ఒకవైపు ఎండ, మరో వైపు మంచుతో కూడిన మిక్స్‌డ్ ఎన్విరాన్ మెంట్‌ను టూరిస్టులు ఆస్వాదిస్తున్నారు. జమ్ముకశ్మీర్‌లోని గుల్మార్గ్‌లో మంచు కురుస్తున్న దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు. జోరుగా మంచు పడుతుండటంతో పరిసర ప్రాంతాలన్నీ ఆహ్లాదకరంగా కనిపిస్తున్నాయి. దాంతో ఇవాళ గుల్మార్గ్‌కు వెళ్లిన పర్యాటకులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు.



# సంక్రాంతి పండుగ దష్ట్యా ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్, జనవరి 11 తెలుగు వెలుగు:**

సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే అదనపు రైళ్లను నడిపించేందుకు చర్యలు చేపట్టింది. 26 అదనపు రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. ఈ నెల 17వ తేదీ వరకు ఈ అదనపు రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి. చర్లపల్లి నుంచి విశాఖకు, సికింద్రాబాద్ బెంగళూరు మధ్య అదనపు రైళ్లను నడపనున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని చర్లపల్లి - విశాఖ మధ్య జనసాధారణ్ అన్ రిజర్వుడ్ రైళ్లను నడుపుతోంది. చర్లపల్లి నుంచి విశాఖకు ఈనెల 11, 13, 16, 18, 20, 25 తేదీల్లో రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి. చర్లపల్లిలో ఉదయం 10 గంటలకు బయల్దేరి విశాఖకు రాత్రి 10 గంటలకు చేరుకోనున్నాయి. విశాఖ నుంచి చర్లపల్లికి ఈ నెల 10, 12, 15, 17, 20, 25 తేదీల్లో రైళ్లు నడవనున్నాయి. విశాఖ నుంచి సాయంత్రం 6.20కి బయల్దేరి ఉదయం 8 గంటలకు చర్లపల్లికి చేరుకోనున్నాయి.



# గ్రీన్‌కో ప్రాజెక్టుతో తీరనున్న విద్యుత్ సమస్య

**పిన్నాపురం ప్రాజెక్టు ఏర్పాటుతో పర్యాటక అభివృద్ధి**

**ప్రత్యక్షంగా 10వేలమందికి..పరోక్షంగా 40వేలమందికి ఉపాధి**

**ఐటి తరవాత గ్రీన్ ఎనర్జీపై సిఎం చంద్రబాబు దృష్టి**

**అటవీ,రెవెన్యూ శాఖల మధ్య భూసమస్యలపై దృష్టి**

**ప్రాజెక్ట్ ప్రాంతాన్ని సందర్శించిన డిప్యూటి సిఎం పవన్**

**కర్నూలు,జనవరి11 తెలుగు వెలుగు:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రీన్ కో ప్రాజెక్టు కోసం రూ.30 వేల కోట్లు పెట్టుబడులు పెట్టారని, ఇంకా పెడుతూనే ఉన్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. భారతదేశంలో ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకూ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టారని పవన్ వెల్లడించారు. కర్నూలులో ఏర్పాటు చేసిన గ్రోన్ కో ప్రాజెక్టు ద్వారా 10 వేల మందికి ప్రత్యక్షంగా, 40 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ రంగం తర్వాత గ్రీన్ ఎనర్జీ మీద ఫోకస్ చేస్తున్నారని, అందుకే వ్యవసాయానికి పనికిరాని భూముల్లో ఇలాంటి అద్భుతమైన ప్రాజెక్టు చేపడుతున్నట్లు ఉపముఖ్యమంత్రి చెప్పారు. శనివారం కర్నూలు జిల్లాలోని గ్రీన్ కో ప్రాజెక్టును పవన్ కల్యాణ్ సందర్శించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కర్నూలు జిల్లాలో పర్యటించారు. పిన్నాపురం వద్ద ఏర్పాటైన అతిపెద్ద గ్రీన్‌కో సోలార్ పార్క్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్‌ను ఏరియల్ వ్యూ ద్వారా అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం రోడ్డు మార్గంలో ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టుకు సంబంధించి 45 హెక్టార్ల భూమి రెవెన్యూ, అటవీశాఖల మధ్య వివాదంలో ఉందని, దాన్ని పరిష్కరించేందుకే తాను వచ్చినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. ఆఫీసులో కూర్చుని చూడటం వేరని, ఫీల్డ్‌కి వచ్చి నేరుగా చూడటం వేరని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే తానే స్వయంగా గ్రీన్ కో ప్రాజెక్టు చూసేందుకు వచ్చినట్లు పవన్ చెప్పుకొచ్చారు. గాలి, నీరు, సౌర కాంతితో విద్యుత్ తయారు చేయడంలో ప్రపంచంలోనే ఇది మొదటి అతిపెద్ద ప్రాజెక్టని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇదో గొప్ప పర్యాటక ప్రాంతం అవుతుందని పవన్ ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ కో ప్రాజెక్టు కోసం ఇప్పటివరకూ రూ.12 వేల కోట్లు ఖర్చు చేశామని, ఇంకా రూ.10 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఏపీలో మూడో వంతు విద్యుత్ అవసరాలను ఈ ప్రాజెక్టు తీర్చగలదని ఆయన చెప్పారు. ప్రాజెక్టు విషయంలో ఏ వివాదం ఉన్నా.. కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో ప్రభుత్వ భూములు అధికంగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు. అటవీ భూములు ఎంతమేర అన్యాక్రాంతం అయ్యాయనే దానిపై త్వరలో డ్రైవ్ పెడతామని ఉపముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఎన్ని ఎకరాల భూములు ఆక్రమణలకు గురయ్యాయి, అలాగే ఇంకా ఎంతమేర మిగిలి ఉన్నాయనే విషయాలను డ్రైవ్ ద్వారా పరిశీలిస్తామని చెప్పారు. ఆ తర్వాత తానే నేరుగా ఫీల్డ్‌లోకి దిగనున్నట్లు పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. కేంద్రం అనుమతితో 365 హెక్టార్ల అటవీ భూమిని సంస్థ కొనుగోలు చేసింది. అందుకు నెల్లూరులో రూ. 36 కోట్ల విలువైన భూమిని సంస్థ ప్రభుత్వానికి ఇచ్చింది. ఫారెస్టు, రెవెన్యూ మధ్య 45 హెక్టార్ల భూమి వివాదంలో ఉంది. 11.49 ఎకరాలు రైతుల నుంచి గ్రీన్‌కో కంపెనీ తీసుకుంది. గ్రీన్‌కో కంపెనీకి అంతర్జాతీయంగా మంచి పేరుంది. దేశంలో రూ.లక్షన్నర కోట్ల పెట్టుబడి పెడుతోంది. మన రాష్ట్రంలో రూ.35వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మొత్తం 2,800 ఎకరాల్లో నిర్మిస్తోన్న ప్రాజెక్టు ఇది. ఇలాంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదు. ఈ భూమిపై రెవెన్యూ, అటవీశాఖ మధ్య చిన్న వివాదం వచ్చింది. వివాదం పరిష్కరించాలని కేంద్రానికి విన్నవించాం అని అన్నారు. ఇంత భారీ ప్రాజెక్టును నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉంది. సీఎస్‌ఆర్ కింద పలు కార్యక్రమాలు చేయాలని కోరుతున్నా. పాఠశాలలు, సేంద్రియ సాగు, గోవుల సంతతి పెంచేలా చూడాలి. 50వేల మందికి ఉపాధి కల్పిస్తున్న గ్రీన్ కో కంపెనీకి ధన్యవాదాలు' అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# తెరుకోని ఉత్తరాది రాష్ట్రాలు

## 220కి పైగా విమానాల రాకపోకలకు ఆలస్యం

**న్యూఢిల్లీ, జనవరి 11 తెలుగు వెలుగు:**

ఉత్తరాది రాష్ట్రాలపై పొగమంచు తీవ్రత కొనసాగుతోంది. ఢిల్లీ సహా సమీప రాష్ట్రాలను దట్టమైన పొగమంచు కమ్మేసింది. మంచు దుప్పటి కారణంగా దృశ్యమానత జీరోకు పడిపోయింది. దీంతో రోడ్డు, రైలు, విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. శనివారం ఉదయం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై విజిబిలిటీ జీరోగా నమోదైంది. దీంతో ఢిల్లీకి రాకపోకలు సాగించే దాదాపు 220కిపైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఢిల్లీలో ఇవాళ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఢిల్లీతోపాటు నోయిడా, ఫరీదాబాద్, ఘజియాబాద్, గురుగ్రామ్‌లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్థానిక వాతావరణ కేంద్రం అంచనా వేసింది. మరోవైపు ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, హర్యానా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోనూ దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో వారణాసి, లక్నో, ఆగ్రా, పాట్నా, బరేలీ విమానాశ్రయాల్లో విజిబిలిటీ జీరోకు పడిపోయింది. ఈ కారణంగా ఆయా విమానాశ్రయాల్లో విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా కోల్‌కతాలోని శుభాష్ చంద్రబోష్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దాదాపు 19 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి.



# ఏపీలో అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి

## ట్వీటర్ ద్వారా వెల్లడించిన ఏపీ సీఎం చంద్రబాబునాయుడు

**అమరావతి, జనవరి 11తెలుగు వెలుగు:**

బీసీల ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ట్విటర్ వేదికగా వెల్లడించారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని, కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహ రెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని సీఎం పేర్కొన్నారు. ఆనాటి రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించామని ఆయన తెలిపారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి మంత్రి లోకేష్ నివాళి అర్పించారు. వడ్డే ఓబన్నకు ఆదర్శంగా మెరుగైన సమాజం నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# టీటీడీ పాలకమండలి బాధ్యత వహించి పదవులకు రాజీనామా

## మాజీ ఎంపీ మార్గాని భరత్

**అమరావతి, జనవరి 11 తెలుగు వెలుగు:**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా టోకెన్ల జారీ కేంద్రం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు టీటీడీ పాలకమండలి బాధ్యత వహించి పదవులకు రాజీనామా చేయాలని వైసీపీ నాయకుడు, మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు. శనివారం రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యంతోనే ఆరుగురు ప్రాణాలు కోల్పోయ్యారని , భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేదని ఆరోపించారు. టీటీడీ చైర్మన్, ఈవోల మధ్య సమన్వయ లోపం ఉందని స్పష్టంగా తెలుస్తుందని విమర్శించారు. చంద్రబాబు ప్రచార పిచ్చి వల్ల రాజమండ్రి పుష్కరాల్లో 29 మంది ప్రాణాలు కోల్పోయ్యారని పేర్కొన్నారు. వైఎస్ జగ్ హయాంలో ఏనాడు, ఎక్కడా కూడా ఇటువంటి సంఘటనలు జరుగలేదని స్పష్టం చేశారు. క్షమాపణ చెబితే ప్రాణాలు తిరిగి వస్తాయా అని టీటీడీ చైర్మన్ వ్యాఖ్యానించడం దారుణమని అన్నారు. తిరుపతి ఒక బ్లాక్ డేగా మిగిలిపోతుందని అన్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ ఈ ఘటనను సుమోటోగా తీసుకుని పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు. ఈ మొత్తం ఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు.




# ఏపీలో పండుగ వేళ.. వరుణుడి భయం

## పలు జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉందని

## వాతావరణం శాఖ హెచ్చరికలు

**అమరావతి, జనవరి 11 తెలుగు వెలుగు:**

ఆంధ్రుల అతిపెద్ద పండుగైన సంక్రాంతికి వాతావరణశాఖ వర్షం హెచ్చరికలు జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి ఉందని వెల్లడించింది. ఈ కారణంగా పలు జిల్లాలో వర్షాలు పడుతాయని తెలిపింది. ఆవర్తనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తర కోస్తాలో మరో రెండ్రోజులు పొడి వాతావరణం ఉండనుందని తెలిపింది, ఉపరితల ప్రభావం మరికొన్ని రోజులు కొనసాగితే, ఏపీలో చాలా చోట్ల మరో మూడు, నాలుగు రోజులు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లోనూ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడతాయని స్పష్టం చేసింది. వైఎస్సార్, చిత్తూరు, తిరుప, నెల్లూరు, ప్రకాశం, అన్నమయ్య తదితర జిల్లాల్లో సైతం వర్షాలు కురవచ్చని వెల్లడించింది. తెలంగాణలో మాత్రం పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో రాబోయే 5 రోజుల్లో ఉదయం పొగమంచు కురిసే అవకాశం ఉందని, రాబోయే 3 రోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉంటాయని పేర్కొంది.



# కృష్ణుడి సేవలో తరించిన గోదాదేవి

## విగ్రహరూపంలో స్వామిని పరిణయామాడిన మహాసాధ్వి

## సంక్రాంతికి ఇముందు ఏటా గోదా కళ్యాణం ప్రత్యేకం

**శ్రీరంగం,జనవరి11 తెలుగు వెలుగు:**

మిగిలిన దేవతా కళ్యాణోత్సవాలతో పోలిస్తే గోదా రంగనాథుల కళ్యాణం ప్రత్యేకతకు రెండు కారణాలు ఉన్నాయి. గోదాదేవి అద్భుతమైన వ్రతాన్ని ఆచరించి, ఆ ఆచరించిన దాన్ని మన దాకా ఆచరించేట్టుగా చేసింది అందుకే 'పాడియరుళవల్ల పల్-వళై యాయ్' అని అంటుంటాం కదా. తాను ఆచరించిన దాన్ని ఎంతో కాలం దాక ఆచరించగలిగేట్టుగా ప్రబంధాన్ని అందించింది. అది గోదాదేవి గొప్పతనం. ఇది వరకు ఇలాంటి వ్రతాన్ని గోపికలు చేసారు కానీ వారు తరువాతి వారికి ఏమి అందించలేదు శ్రీకృష్ణుని అనుభవాన్ని పొంది ఊరుకున్నారు. గోదాదేవి ఒక్కో పాటలో మనం ఏం తెలుసుకోవాలి, ఎలా తెలుసుకోవాలి, ఎలా ఆచరించాలో చెప్పింది. సీతమ్మ కానీ పద్మావతి అమ్మవారు కానీ భగవంతుణ్ణి తనవంటి కదిలే రూపంలోనే వివాహ మాడారు వారి అవతారాల్లో. కానీ గోదా దేవి మానవకన్యగా ఉంటూ విగ్రహ స్వరూపుడైన రంగనాథున్ని వివాహమాడింది. తన ఆచరణతో విగ్రహ స్వరూపుడైన భగవంతుణ్ణి కదిలేట్టు చేసుకుంది. ఇదే అమ్మవారి యొక్క గొప్పతనం. మన ఎదురుగుండా కనిపించే విగ్రహాన్ని, అది దైవమని విశ్వసించి, మనం చెప్పినట్లుగా మనం పిలిచినట్లుగా అది కదల గలుగుతుంది, పలకగలుగుతుంది అనే విశ్వాసాన్ని ఆండాళ్ తల్లి నిరూపించి చూపించింది. 'ఉలగనిల్ తోత్రమాయ్ నింద్ర శుదరే తుయిలెరాయ్', అంది అమ్మ అంటే లోకంలో కంటికి కనిపించేట్టుగా విగ్రహరూపంలో ఉండే భగవంతుడా! ఆ విగ్రహ రూపంలో నీ ప్రభావము అనుపమానము, అసమానము అని విశ్వసిస్తున్నాను అని చెప్పి భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. అంతే కాదు స్వామి విగ్రహరూపంలో ఉన్నా ఆయన్ని నిర్బందించి, బంధించి, ఆయన్ని పొందింది. అందుకే ఎక్కడో శ్రీవిల్లిపుత్తూరులో ఆండాళ్ ఉంటే, శ్రీరంగంలో ఉన్న స్వామి స్పందించి అర్చకులని, రాజుని అమ్మని తీసుకురమ్మని ప్రేరేపించి రప్పించుకున్నాడు. విగ్రహంలో ఉన్న స్వామితో వివాహమని తెలియగానే జనాలు తండోపతండాలుగా తరలి వచ్చి ఆశ్చర్యపోయినందుకే ఆ వీధికి చిత్రవీధి అనే పేరు ఏర్పడిపోయింది. తరువాత వీది ఉత్తరవీది, అక్కడ ఉన్న స్వామి అమ్మని వివాహమాడి గోదాదేవిని తనలో చేర్చుకున్నాడు. మానవకన్యగా ఉన్న ఆండాళ్ తల్లిని ఉత్సవ మూర్తిగా మలచి తానూ ఉత్సవ మూర్తిగా కలిసి ఉన్నాడు. తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరులో విష్ణుచిత్తుడనే భక్తుడు ఉండేవాడు. ఈ విల్లిపుత్తూరులోనే శ్రీకృష్ణుడు, మర్రి ఆకు మీద తేలియాడుతూ లోకాన్ని రక్షించాడని నమ్మకం. అందుకే ఇక్కడి ఆలయంలోని ప్రధాన దైవం ఆ చిన్నికృష్ణుడే. విష్ణుచిత్తుడు నిత్యం ఆ కృష్ణునికి పుష్పమాలలని అర్పిస్తూ ఉండేవాడు. ఆయనను విష్ణుభక్తులైన ఆళ్వారులలో ఒకరిగా ఎంచి, ఆయనకు పెరియాళ్వారు అంటే - పెద్ద ఆళ్వారు అన్న గౌరవాన్ని కూడా అందించారు. అలాంటి పెరియాళ్వారు ఒకసారి తులసి మొక్కల కోసం పాదులు తీస్తుండగా ఒక పాప కనిపించింది. ఆమెను సాక్షాత్తూ



భగవంతుని ప్రసాదంగా భావించి ఆమెను పెంచుకోసాగాడు విష్ణుచిత్తుడు. ఆమెకు 'కోదై' అంటే - పూలమాల అన్నపేరుతో గారాబంగా పెంచసాగాడు విష్ణుచిత్తుడు. ఆ పేరే క్రమంగా గోదాగా మారింది. గోదాదేవి చిన్ననాటి నుంచి కృష్ణుడి లీలలను ఆడుతూపాడుతూ పెరిగిందే. యుక్తవయసు వచ్చేసరికి ఆ భక్తి కాస్తా ప్రేమగా మారిపోయింది. కళ్లుమూసినా, తెరిచినా ఆ నల్లనివాడే కనిపించసాగాడు. తన చుట్టూ ఉన్న స్నేహితురాళ్లంతా ఒకప్పటి గోపికలనీ, తానుండే విల్లిపుత్తూరు ఒకనాటి గోకులమని భావించసాగింది. అంతేకాదు! తన తండ్రి విష్ణుచిత్తుడు రోజూ భగవంతుని కోసం రూపొందించే మాలలను ముందు తనే ధరించి, తనలో ఆ కృష్ణుని చూసుకుని మురిసిపోయేది. ఈ దృశ్యం ఒకరోజు విష్ణుచిత్తుని కంట పడనే పడింది. తన కూతురు చేసిన పని వల్ల ఇన్నాళ్లూ ఆ దేవదేవుని పట్ల అపచారం జరిగిందని బాధపడ్డాడు. కానీ ఆ రోజు కృష్ణుడు అతనికి కలలో కనిపించి, గోదాదేవి సాక్షాత్తూ భూదేవి అవతారమేననీ, ఆమె వేసుకున్న మాలలను ధరించిడం వల్ల తనకు అపచారం కాదు కదా, ఆనందం కలుగుతుందనీ తెలియచేశాడు. ఇలాంటి సంఘటనలన్నీ గోదా మనసులో కృష్ణప్రేమని మరింతగా పెంచాయి. ఇలా సాగుతున్న గోదాదేవి ప్రేమకు, ఆ కృష్ణుడు లొంగక తప్పలేదు. దాంతో ఆయన విష్ణుచిత్తునికి కనిపించి, గోదాదేవిని శ్రీరంగానికి తీసుకురమ్మనీ? అక్కడ రంగనాథునిగా వెలసిన తాను గోదాదేవిని వివాహం చేసుకుంటాననీ చెప్పాడు. శ్రీరంగంలోని ఆలయ అర్చకులకు కూడా ఈ విషయాన్ని తెలియచేశాడు. కృష్ణుని ఆదేశాలను విన్న విష్ణుచిత్తుని సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. వెంటనే గోదాదేవినీ, విల్లిపుత్తూరులోని ప్రజలనూ తీసుకుని శ్రీరంగానికి బయల్దేరాడు. అక్కడ వారి రాక గురించి ముందే తెలిసిన అర్చకులు వారిని ఆలయంలోకి తీసుకువెళ్లారు. పెళ్లికూతురిగా గర్భగుడిలోకి ప్రవేశించిన గోదాదేవి,అందరూ చూస్తుండగా ఆ రంగనాథునిలో ఐక్యమైపోయింది. ఇదంతా మకర సంక్రాంతికి ముందు భోగిరోజు జరిగింది. అందుకే ప్రతి వైష్ణవాలయంలో భోగినాడు గోదాదేవికి, విష్ణుమూర్తితో కళ్యాణం జరుపుతారు.

# యువకుల మృతి ఘటనపై కవిత దిగ్భ్రాంతి

**హైదరాబాద్,జనవరి11తెలుగు వెలుగు:**

సిద్దిపేట జిల్లా కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు మృతి చెందడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా ఉండేందుకు జలాశయాల వద్ద పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌కు చెందిన ఏడుగురు యువకులు ఇవాళ ఉదయం కొండపోచమ్మ సాగర్ చూసేందుకు వచ్చారు. అక్కడ చాలాసేపు సరదాగా గడుపుతూ వీడియోలు తీసుకున్నారు. ఈ క్రమంలో సెల్ఫీ దిగేందుకు ప్రయత్నిస్తుండగా వారంతా డ్యామ్‌లో పడి గల్లంతయ్యారు. ఇది గమనించిన స్థానికులు వారిని రక్షించే ప్రయత్నాలు చేశారు. కానీ అప్పటికే ఐదుగురు యువకులు మరణించారు. మిగిలిన ఇద్దరిని సురక్షితంగా కాపాడగలిగారు.



# భూభారతితో సమస్యలకు చెక్

మొదటి పేజీ తరువాయి

ఇందిరమ్మ ఇళ్లలో గిరిజనులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తన గెలుపులో గిరిజనుల పాత్ర అధికంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావడంలో తన కృషి కూడా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి తండాలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా భూ భారతి చట్టం రూపుదిద్దుకుంటుదన్నారు. భూ భారతిని గవర్నర్ కూడా ఆమోదించారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఇష్టారీతిన ధరణి అమలు చేసిందని.. కనీస నిబంధనలు కూడా లేకుండా ధరణి అమలు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 15 లోగా భూ భారతి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని.. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఇస్తుందని ప్రకటించారు. రాజకీయంగా కూడా అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అటవీ హక్కుల ప్రకారం మిగిలిన గిరిజనులకు భూములు ఇస్తామని మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలసి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఒకటి రెండు హామీల అమలు ఆలస్యం అయిందని అన్నారు. త్వరలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. భూమి లేని నిరుపేద కుటుంబాన్ని ఒక యూనిట్‌గా ఎంపిక చేస్తున్నామని అన్నారు. ఆ కుటుంబం తప్పని సరిగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ఉండాలని.. అంతకుమించి నిబంధనలు ఏమీ ఉండవని చెప్పారు. భూ భారతి విషయంలో చాలా పకడ్బందీగా చర్యలు ఉంటాయని అన్నారు. ఏపీ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చిన ఫిర్యాదులు ఆరోపణలపై శాఖా పరమైన విచారణ జరుగుతోందని చెప్పారు. 2025 భూ భారతి చట్టంలో ల్యాండ్ అప్పీలు అధారిటీని ప్రత్యేకంగా అమలు జరుపుతున్నామని చెప్పారు. సమగ్ర సర్వేపై త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 59 జీఓ ద్వారా కోట్లాది రూపాయల విలువైన భూములు పిక్ షర్ట్‌లకు కట్టబెట్టే ప్రయత్నం చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 59 జీఓ పేరుతో జరిగిన దోపిడీని అడ్డుకుంటామని చెప్పారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ప్రశ్నిస్తే జైలుకెళ్లలా..?

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అక్రమ అరెస్టు చేసిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్ట్ రాజ్ కుమార్‌ను శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం అయిన కొడంగల్‌లోని లగచర్లలో అమాయక గిరిజన రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డిది మొదటి నుంచి కక్షసాధింపు ధోరణి అని విమర్శించారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి దుర్మార్గమైన పాలన చూడలేదని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని కొండాపురంకు చెందిన కాంగ్రెస్ గిరిజన నాయకుడు శ్రీనివాసు తన భార్య కాపురానికి రావడం లేదంటూ పీఎస్ ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయంలో శ్రీనివాస్‌ను కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు పీఎస్‌లో అక్రమంగా కొట్టించడంతో తాను ఒంటిపై పెట్రోల్ పోసుకున్నట్లు డెత్ స్టేట్మెంట్ ఇచ్చినా కూడా ఇంతవరకు దానిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తొర్రూరుకు చెందిన ఓ గిరిజన యువకుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేసి ఇటీవల ప్రభుత్వ నుంచి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు ఆ యువకుడిని రెండు రోజులపాటు పీఎస్ లో పెట్టి కొట్టించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నిరుపేద కుటుంబానికి చెందిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్టు రాజ్ కుమార్ కూడా కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సమయంలో అనుకూలంగా పనిచేసిన వ్యక్తి. ప్రస్తుతం అతను ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా తన ఛానల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందున సీఎం రేవంత్ రెడ్డి కక్ష సాధింపు ధోరణిలో ఆ జర్నలిస్టుపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. రాజ్ కుమార్ పై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును విత్ డ్రా చేసుకొని వెంటనే అతడిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో సంవిధాన్ బచావో కార్యక్రమం

## 27న హాజరుకానున్న రాహుల్, ఖర్గే

**హైదరాబాద్,జనవరి11తెలుగు వెలుగు:**

కాంగ్రెస్ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఈనెల 27న తెలంగాణ పర్యటనకు రానున్నారని కాంగ్రెస్ హైకమాండ్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావడంతో ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నిర్ణయించింది. ఈ సందర్భంగా తెలంగాణలో జరగనున్న 'సంవిధాన్ బచావో' ప్రదర్శనలో వారు పాల్గొనబోతున్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇటీవల జరిగిన సమావేశంలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరసనలు వ్యక్తం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా, జనవరి 26, 2024 నుంచి జనవరి 26, 2026 వరకు దేశవ్యాప్తంగా 'సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర'ను చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ యాత్రను విజయవంతం చేయడానికి అన్ని స్థాయిల కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. మహేశ్‌కుమార్ గౌడ్ మంగళవారం పార్టీ శ్రేణులకు రాసిన లేఖలో, రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ చేస్తున్న కుట్రలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ చొరవ తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పార్టీ విస్తృత కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ పర్యటనతో తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారు. 'సంవిధాన్ బచావో' ఉద్యమానికి ఈ పర్యటన కీలక మైలురాయిగా నిలుస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొనబోతున్నారు.



# బంగ్లాదేశ్ సాయుధ మూకల స్మగ్లింగ్ యత్నాలు

## భగ్నం చేసిన సరిహద్దు బలగాలు

**మాల్దా,జనవరి11తెలుగు వెలుగు:**

బంగ్లాదేశ్‌కు చెందిన సాయుధ మూకల స్మగ్లింగ్ యత్నాలను భారత్ సైన్యం భగ్నం చేసింది. శనివారం తెల్లవారు జామున 2.10 సమయంలో దాదాపు 15-20 మంది సాయుధులు భారత్‌లోకి చొరబడే ప్రయత్నం చేశారు. పసిగట్టిన సరిహద్దు భద్రతా సిబ్బంది వారిని పలుమార్లు హెచ్చరించినా వినిపించుకోకుండా సరిహద్దు వైపు దూసుకొచ్చారు. జవాన్ల కళ్లు బైర్లు కమ్మేలా అత్యంత శక్తివంతమైన కాంతిని ప్రసరించే హై బీమ్ ఫ్లాష్‌లైట్లను వినియోగించారు. అంతలోనే జవాన్లపై మారణాయుధాలతో దాడికి దిగారు. తొలుత వారిని భయపెట్టేందుకు జవాన్లు రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. అయినా వెనక్కి తగ్గకపోవడంతో ఆత్మరక్షణ కోసం బీఎస్ఎఫ్ సిబ్బంది కూడా ప్రతిదాడి చేశారు. దీంతో వారంతా తోకముడుచుకొని తిరిగి బంగ్లాదేశ్‌వైపు పారిపోయారు. అనంతరం ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా.. 572 సీసాల ఔషధాలు,హైబీమ్ ఎ÷-లాష్‌లైట్లు, ఆయుధాలు లభ్యమయ్యాయి. ఈ మేరకు బీఎస్ఎఫ్ ఉన్నతాధికారులు ప్రకటన విడుదల చేశారు. మరోవైపు ముర్షిదాబాద్, మాల్దా జిల్లాల పరిధిలోని బంగ్లాదేశ్ సరిహద్దు గుండా అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించేందుకు బంగ్లాదేశీయులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ సిబ్బంది భగ్నం చేశారు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ప్రవేశించేందుకు అవకాశమున్నందున నందన్‌పూర్, ఫార్జిపరా, హరినాథ్‌పూర్, చురియంత్‌పూర్ అవుట్‌పోస్టుల్లో భద్రతను బీఎస్ఎఫ్ మరింత కట్టుదిట్టం చేసింది.



# పండగలంటే ఊరు..పాత జ్ఞాపకాలు

**నిజామాబాద్,జనవరి11తెలుగు వెలుగు:**

రోజులు మారుతున్న కొద్దీ.. జనం పల్లెలు వదిలి పట్నాలకు వలస వస్తున్నారు. అరకొర ఉపాధి దొరికి కొంత ఊరట కలిగినప్పటికీ సొంతూళ్లను మిస్ అవుతున్న ఫీలింగ్ ఏదో మూలన ఉండక మానదు. అందుకే పండగలు, పబ్బాలు వచ్చినప్పుడు సొంతూళ్లకు వెళుతుంటారు.. దసరా, సంక్రాంతి, దీపావళి పండుగలను ఉళ్లకు వెళ్లి జోరుగా జరుపు కుం టారు. ముఖ్యంగా సంక్రాంతి లాంటి పెద్ద పండగ వచ్చిన ప్రతీసారి అటు ఏపీ ప్రజలు ఇటు తెలంగాణ ప్రజలు సొంతూళ్ల బాట పడతారు. గత పల్లె జ్ఞాపకాలను నెమరు వేసుకుంటుంటారు. చరిత్ర పుస్తకాల్లో చదివేది కాదు మన జీవితాలకి మూలం అని తెలియాలంటే ఊరికి దగ్గరలో ఉన్న పాత గడీ, కోటగోడ, పాతగుడి లాంటివి. మనం చిన్న నాడు చదువుకున్న స్కూల్, ఈతకొట్టిన పెద్ద బావి లాంటి ప్రదేశాలన్నీ పిల్లలతో కలసి ఎంజాయ్ చేయాలని ఉంటుంది. పెంకుటిళ్ళూ, మట్టిగోడలూ దాటుతున్నప్పుడూ వాటిమీద దృష్టి పడేలా చెయ్యండి. ఒకప్పుడు మనం తిరిగిన పల్లె ఎలా మారిపోతోందో ఒకసారి గుర్తు చేసుకోవాలని ఎవరికి ఉండదు. అప్పుడప్పుడూ ఆ రోజుల్లోకి వెళ్ళిపోవటం ఇప్పుడు వినటానికి చికాకుగా ఉన్నా గుర్తు చేసుకున్నప్పుడు బాగుంటుంది..... అదే కాదు ఒక్కసారి పిల్లలకి ఇవన్నీ చూపించాక వాళ్ళ ఆలోచనా తీరు ఎలా మారిపోతుందో గమనించొచ్చు.

# సంక్రాంతి ప్రయాణికులకు విమాన షాక్

## భారీగా ధరలు పెంచేసిన విమానయాన సంస్థలు

**విశాఖపట్నం,జనవరి11తెలుగు వెలుగు:**

సంక్రాంతి పండగకు ప్రజలంతా పెద్ద ఎత్తున సొంతూళ్లకు వెళ్తుండటంతో బస్సులు, రైళు కిక్కిరిసిపోతున్నాయి. మూడు, నాలుగు నెలల క్రితమే రైళ్లకు రిజర్వేషన్ చేసినా వెయిటింగ్ లిస్టులు చాంతాడంత ఉన్నాయి. ప్రత్యేక బస్సులు, రైళ్లు వేసినా నిమిషాల వ్యవధిలోనే నిండిపోతున్నాయి. ఈ క్రమంలోనే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. దీంతో విమాన టికెట్లకు భారీగా డిమాండ్ పెరిగింది. హైదరాబాద్, బెంగళూరు నుంచి విశాఖ వచ్చే వారికి విమానటికెట్ ధరలు షాక్ కొట్టిస్తున్నాయి. శని, ఆదివారాల్లో హైదరాబాద్ నుంచి కనీస ఛార్జీ రూ.17,500కి పైమాటే. బెంగళూరు నుంచి విశాఖ రావాలంటే కనీసం రూ.12 వేలు పెట్టాల్సిందే. సాధారణ రోజుల్లో హైదరాబాద్, బెంగళూరు నుంచి కనీస ధర రూ.3,400 నుంచి రూ.4 వేలు ఉండగా.. ప్రస్తుతం మూడు నాలుగు రెట్లు పెరిగిపోయింది. అయినప్పటికీ, సొంతూళ్లకు వెళ్లాలనే ప్రయాసతో వేలకు వేలు పెట్టుకొని ప్రయాణాలు సాగిస్తున్నారు.

# పదిలక్షలు వెచ్చించి పుస్తకాలు కొనుగోలు

## పుస్తక ప్రదర్శనలో పలురకాల పుస్తకాలు సేకరించిన పవన్

**విజయవాడ,జనవరి11తెలుగు వెలుగు:**

విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం సందర్శించిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ దాదాపు పదిలక్షల విలువ చేసే పుస్తకాలు కొనుగోలు చేశారు. అందులో తెలుగులోకి అనువదించిన ఖురాన్ కూడా ఉండడం విశేషం. ఈ నెల 2వ తేదీన బుక్ ఫెస్టివల్ ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించారు. ఈ పుస్తక మహోత్సవం 12తో ముగియనుంది. పుస్తక మహోత్సవం ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుంది. మూడున్నర దశాబ్దాలుగా విజయవాడలో ఏటా పుస్తక మహోత్సవం నిర్వహిస్తోన్నారు. అయితే.. ఈ రోజు ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుస్తక మహోత్సవాన్ని ప్రత్యేకంగా సందర్శించారు. తన కోసం ప్రత్యేకంగా ఉదయం పూట రెండు గంటలు స్టాల్స్ ఓపెన్ చేయాలని పవన్ విజ్ఞప్తి చేయడంతో నిర్వాహకులు అంగీకరించారు. కల్యాణి పబ్లికేషన్స్, తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ సహా మరికొన్ని స్టాళ్లను పవన్ సందర్శించారు.. అనంతరం.. 6, 9 తరగతులు పుస్తకాలు, డిక్షనరీ, ఎకనామిక్స్,÷నాన్స్ పుస్తకాలతో పాటుగా తెలుగులో అనువదించిన ఖురాన్ గ్రంథంతో పాటు చాలా పుస్తకాలను కొనుగోలు చేశారు. రూ.10 లక్షలు విలువ చేసే పుస్తకాలను ఆయన కొనుగోలు చేయడం విశేషం. పవన్ కళ్యాణ్ తన సొంత నియోజకవర్గమైన పిఠాపురంలో యువత కోసం ఓ మంచి లైబ్రరీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. అందు కోసమే ఇన్ని డబ్బులు వెచ్చించి మరీ భారీగా పుస్తకాలు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. తనకు జీవితంలో నిలబడే ధైర్యాన్నిచ్చింది పుస్తకాలే అని ఈ పుస్తకమహోత్సవాన్ని ప్రారంభించిన సందర్భంగా పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించిన విషయం విదితమే.. తన తల్లిదండ్రుల వల్ల పుస్తక పఠనం అలవాటైందని, రూ.కోటి ఇవ్వడానికి ఆలోచించను గానీ పుస్తకం ఇచ్చేందుకు ఆలోచిస్తానని చెప్పుకొచ్చారు. పుస్తకం ఇవ్వాలంటే తన సంపద ఇచ్చినంత మదనపడతానని.. కొందరు పుస్తకాలు అడిగితే కొనిస్తా గానీ తన వద్ద ఉన్న పుస్తకాలు ఇవ్వనని చెప్పారు. పుస్తక పఠనం లేకపోతే జీవితంలో ఏమయ్యేవాడినో అనిపిస్తుందని, తాను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో లేదని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించిన విషయం విదితమే..



## తెలంగాణ ప్రజలకు
# దిల్‌రాజ్ క్షమాపణలు

ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు తెలిపాడు. తనకు తెలంగాణ కల్చర్ అంటే ఇష్టమని అందుకు మన దావత్‌ల గురించి చెబుతూ తెల్ల కల్లు, మటన్ అని ప్రస్తావించినట్లు దిల్ రాజు వివరణ ఇచ్చాడు. ఈ సందర్భంగా ఒక వీడియో విడుదల చేశాడు. దిల్ రాజు నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. వెంకటేశ్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. అనిల్ రావిపూడి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే మూవీ విడుదల సందర్భంగా దిల్ రాజు హెూం టౌన్ అయిన నిజామాబాద్‌లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో దిల్ రాజు మాట్లాడుతూ.. ఆంధ్రాలో సినిమాకు ఓ వైబ్ ఇస్తారు. మన దగ్గర (తెలంగాణలో) కల్లు, మటన్ కు వైబ్ ఇస్తాం. చలికాలం చెట్లలోకి పోయి కల్లు తాగుదాం అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అయితే దిల్ రాజు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో పాటు తెలంగాణ ప్రజలంటే తాగుబోతులా అంటూ దిల్ రాజు అనడం కరెక్ట్ కాదని ఈ విషయంలో దిల్ రాజు వెంటనే క్షమాపణలు చెప్పాలని ప్రజలు కోరుతున్నారు.అయితే తాను చేసిన వ్యాఖ్యలపై దిల్ రాజు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు తెలిపాడు. అందరికీ నమస్కారం మొన్న ఈ మధ్య నిజామాబాదులో మేము సంక్రాంతికి వస్తున్నాం ఈవెంట్ చేయడం జరిగింది అది నిజామాబాద్ పట్టణంలో ఫస్ట్ టైం ఇంతకు ముందు ఎప్పుడు మన దగ్గర సినిమా ఈవెంట్స్ పెద్దగా జరగవు. ఒకసారి ఫిదా సక్సెస్ మీట్ ఒకటి పెట్టాం మళ్లీ ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం చేశాం. అంటే నిజామాబాద్‌తో నాకున్న అనుబంధం అలాంటిది నిజామాబాద్ జిల్లా వాసిగా అక్కడ ఈ సినిమా ఈవెంట్ చేయాలని చేశాను. అయితే ఆ ఈవెంట్‌లో నేను మన కల్చర్‌లో ఉండే మన దావత్ గురించి మటన్ అలాగే తెల్ల కల్లు గురించి సంబోధించాను. అయితే ఈ వ్యాఖ్యలు వివాదాస్పదం అవుతాయి అని అనుకోలేదు. తెలంగాణ మన కల్చర్ మన దావత్‌ని నేను మిస్ అవుతున్నాను. అందుకే అలా చెప్పాను అని పేర్కొన్నాడు.





## సౌత్ వాళ్లు ఆ పనైనా మానిస్తేరు కానీ.. సినిమాలు చూడటం మానరు : రాశిఖన్నా

'ది సబర్మతి రిపోర్ట్' సినిమాతో ఇటీవల సూపర్ హిట్ అందుకుంది నటి రాశి ఖన్నా. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన ఈ భామ ప్రస్తుతం బాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన విషయం తెలిసిందే. షాహిద్ కపూర్ నటించిన ఫర్జీతో పాటు విక్రాంత్ మస్సే 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రాలతో మంచి హిట్లు అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న తెలుసుకదా సినిమాతో పాటు తమిళంలో అగాథియా అనే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తుంది ఈ భామ. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు సౌత్ సినిమా అభిమానులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాశి మాట్లాడుతూ.. దక్షిణాదిలో సినిమా అభిమానులు ఎక్కువ అక్కడ హీరోలని దేవుడి లాగా కోలుస్తారు. సినిమా విడుదల అప్పుడు పండుగల భావిస్తారు. అందుకే సౌత్‌లో ప్రేక్షకులు తిండి అయిన మానేస్తారు ఏమో కానీ సినిమాలు చూడడం మాత్రం ఆపారు. అదే నార్త్‌లో ప్రజలు సినిమాలు పక్కన పెట్టి మిగతా వాటికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు. ఆ తర్వాత సినిమాలు చూస్తారు అంటూ రాశి ఖన్నా చెప్పుకోచ్చింది.

## ఆ నొప్పులు సరదాగా ఉంటాయ్ : సమంత



## నాంపల్లి కోర్టులో
# అల్లుఅర్జున్‌కు ఊరట

సినీ నటుడు అల్లు అర్జున్‌కి నాంపల్లి కోర్టులో ఊరట లభించింది. రెగ్యులర్ బెయిల్‌కి అప్లయ్ చేసిన అల్లు అర్జున్‌కి నాంపల్లి కోర్టు ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసుల ఎదుట హాజరుకావాలని ఆదేశించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ నిబంధనను కోర్టు మినహాయించింది. అలాగే విదేశాలకు వెళ్లేందుకు కూడా అల్లు అర్జున్‌కి కోర్టు అనుమతినిచ్చింది. పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందడంతో పాటు ఆమె కుమారుడు శ్రీతేజ్ గాయలతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై అల్లు అర్జున్‌ని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టు ముందు హాజరుపర్చగా.. అతడికి 14 రోజు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది కోర్టు. దీంతో అతడిని చంచల్‌గూడ జైలుకు తరలించగా.. తెలంగాణ హైకోర్ట్ మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. దీంతో బెయిల్ మీద బయటికి వచ్చాడు బన్నీ. అయితే రీసెంట్‌గా బెయిల్ గడువు కూడా ముగియడంతో రెగ్యులర్ బెయిల్ కోసం ఆప్లయ్ చేసుకోగా.. నాంపల్లి కోర్టు బన్నీకి పలు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది.



టాలీవుడ్ హీరోయిన్ సమంత.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. తనకు సంతోషం కలిగినా, బాధ కలిగినా.. ప్రతీ విషయాన్ని ఆమె తన అభిమానులతో సోషల్ మీడియాలో పంచుకుంటుంది. అలానే తాజాగా సమంత సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఇటీవల తాను చికెన్ గున్యా వ్యాధి బారిన పడినట్లు సమంత తెలిపింది. అయితే ప్రస్తుతం ఆ వ్యాధి నుంచి కోలుకుంటున్నట్టు ఆమె వెల్లడించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ జిమ్‌లో వర్కౌట్స్ చేస్తున్న ఓ వీడియోను సమంత్ షేర్ చేసింది. చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్లనొప్పులు నుంచి కోలుకోవడం అనేది చాలా ఫన్‌గా ఉంటుందంటూ ఆ బ్యూటీ రాసుకొచ్చారు. సమంత త్వరగా కోలుకోవాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. గతంలో సమంత మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడిన సంగతి తెలిసిందే. ఖుషి మూవీ టైమ్‌లో తాను ఈ వ్యాధి బారిన పడినట్లు ఆమె తెలిపింది. అప్పట్నుంచి తన ఆరోగ్యం క్షీణించిందని చెప్పింది. మయోసైటిస్ చికిత్స కోసం మెడిసిన్స్, ఆయుర్వేదం, భూటాన్‌లో ప్రకృతి వైద్యం ఇలా రకరకాల పద్ధతుల్ని సమంత ప్రయత్నించింది.

## దూసుకపోతున్న
# గేమ్‌ఛేంజర్




### మొదటిరోజే రూ.186 కోట్లకు పైగా వసూళ్లు

రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించి అలరించాడు. అయితే ఈ సినిమా తొలిరోజే రికార్డు కలెక్షన్లు అందుకుంది. మొదటిరోజు ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.186 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ ఫీట్ సాధించిన టాప్ టెన్ ఇండియన్ సినిమాలలో గేమ్ ఛేంజర్ కూడా నిలిచింది. ఇక మొదటి రోజు అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాలు చూసుకుంటే.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ది రూల్ చిత్రం మొదటి స్థానంలో ఉంది. ఈ చిత్రం ఫస్ట్ రోజు రూ.294 కోట్ల వసూళ్లను రాబట్టింది. పుష్ప తర్వాత రాజమౌళి ఆర్ఆర్ఆర్ (రూ.223 కోట్లు), బాహుబలి 2(రూ.214 కోట్లు) చిత్రాలు ఉన్నాయి.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690